

సబ్సిడీ గొర్రెలపై నిరాశే



- డీడీలు వాపస్ తీసుకుంటున్న లబ్ధిదారులు
- పథకంపై స్పష్టత ఇవ్వని రాష్ట్ర ప్రభుత్వం
- అప్పులు చేసి డీడీలు చెల్లించిన గొల్లకుర్మలు

(ఆంధ్రజ్యోతి, పెద్దపల్లి)

గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రవేశపెట్టిన సబ్సిడీ గొర్రెల పథకం ద్వారా రెండో విడతలో గొర్రెలను పంపిణీ చేయడంలో నిర్లక్ష్యం వహించగా, కొత్తగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం దానిపై ఎలాంటి స్పష్టత ఇవ్వకపోవడంతో లబ్ధిదారులు ఆ పథకంపై ఆశలు వదులుకుంటున్నారు. ఇప్పటికే అప్పులు చేసి చెల్లించిన డీడీలను లబ్ధిదారులు వాపస్ తీసుకుంటున్నారు. గొల్ల, కుర్మలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు గాను గత బీఆర్ఎస్ ప్రభుత్వం 2017లో సబ్సిడీ గొర్రెల పథకాన్ని తీసుకువచ్చింది. ఈ పథకం ద్వారా ప్రాథమిక గొర్రెల సహకార సంఘంలో సభ్యులుగా ఉన్న వాళ్లందరూ దరఖాస్తు చేసుకునేందుకు అర్హులని పేర్కొన్నారు. దీంతో జిల్లాలో 21 వేల మందికి పైగా గొల్లకుర్మలు దరఖాస్తు చేసుకున్నారు. ఈ పథకం ద్వారా ఒక పొట్టేలుతో పాటు 20 గొర్రెలను ఇస్తారు. యూనిట్ వ్యయం మొదట లక్షా 25 వేలుగా నిర్ణయించారు. ఇందులో లబ్ధిదారుడి వాటా కింద 25 శాతం కట్టాలని పేర్కొన్నారు. దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు రెండు విడతల్లో పంపిణీ చేసేందుకుగాను గ్రామాల వారీగా వచ్చిన దరఖాస్తుదారుల పేర్లను డ్రా తీశారు. డ్రాలో వచ్చిన లబ్ధిదారులకు మొదటి ఏడాది, మిగిలిన వారికి తర్వాత ఏడాది ఇస్తామని అప్పటి ప్రభుత్వం పేర్కొంది. 2017-18లో మొదటి విడతలో 10,204 మంది లబ్ధిదారులకు గొర్రెలను పంపిణీ చేశారు. రెండోవిడతలో 10,789 మందికి పంపిణీ చేయాల్సి ఉండగా, నిధుల కొరతతో చేపట్టలేదు. కేసీఆర్ 2018 సెప్టెంబరులో ప్రభుత్వాన్ని రద్దు చేసి ముందస్తు ఎన్నికలకు వెళ్లాడు. రెండోసారి కూడా బీఆర్ఎస్ పార్టీయే అధికారంలోకి వచ్చింది. దీంతో రెండో విడత గొర్రెల పంపిణీని ప్రారంభిస్తారని గొల్లకుర్మలు ఎదురు చూశారు. ఇప్పుడు, అప్పుడు అంటూ తాత్సారం చేస్తూ వచ్చారు. ఎక్కడ ఉపఎన్నికలు జరిగితే అక్కడ గొర్రెలను పంపిణీ చేశారు. ఎట్టకేలకూ నాలుగేళ్లు ముగిసిన తర్వాత గత ఏడాది రెండోవిడత గొర్రెల పంపిణీ చేపడతామని ప్రభుత్వం ప్రకటించింది. యూనిట్ వ్యయాన్ని లక్షా 25 వేల నుంచి లక్షా 75 వేల రూపాయలకు పెంచారు. దీంతో లబ్ధిదారులు తమ వాటా కింద 25 శాతం 43,750 రూపాయల చొప్పున డీడీలు చెల్లించాలని ప్రభుత్వం ఆదేశించింది. దీంతో జిల్లాలో రెండో విడతలో అర్హులు 10,789 మంది లబ్ధిదారులు ఉండగా, ప్రాధాన్యతా క్రమంలో గ్రామాల వారీగా ఎన్నికల షెడ్యూల్ విడుదలకు ముందు 2,975 మంది లబ్ధిదారులు డీడీలు తీసి ప్రభుత్వానికి అందజేశారు. ఇందులో 1,267 మంది లబ్ధిదారులకు మాత్రమే అధికారులు గొర్రెలు పంపిణీ చేశారు. ప్రభుత్వం బడ్జెట్ విడుదల చేయని కారణంగా ఇంకా డీడీలు చెల్లించిన 1,708 మంది లబ్ధిదారులకు గొర్రెలను పంపిణీ చేయలేదు. దీంతో అప్రమత్తమైన జిల్లా పశుసంవర్థక శాఖాధికారులు ప్రభుత్వం విడుదల చేసే బడ్జెట్‌ను బట్టి లబ్ధిదారులతో డీడీలు కట్టించారు. ఇతర జిల్లాల్లో సగానికిపైగా లబ్ధిదారులు డీడీలు చెల్లించారు. జిల్లాలో తక్కువ మందితో డీడీలు కట్టించినప్పటికీ, అందరికీ గొర్రెలను పంపిణీ చేయకపోవడం గమనార్హం. 1,708 మందికి చెందిన ఏడు కోట్ల 47 లక్షల 25 వేల రూపాయలు ప్రభుత్వ ఖాతాల్లో జమ చేశారు.

● ఆందోళనలో గొల్లకుర్మలు..

ఎన్నికలు షెడ్యూల్ రావడంతో కోడ్ అమల్లోకి వచ్చింది. గడిచిన ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం మెజారిటీ స్థానాలను గెలుచుకుని అధికారంలోకి వచ్చింది. అయితే ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నేతలు గొర్రెల పథకాన్ని ఇంకా మెరుగ్గా అమలు చేస్తామని హామీ ఇచ్చారు. ఎనిమిది మాసాలక్రితం తీసిన డీడీలు జిల్లా పశు సంవర్థకశాఖ కలెక్టర్ ఖాతాలో జమ చేసింది. మూడు మాసాలు దగ్గర పడుతున్నా కూడా ప్రభుత్వం సబ్సిడీ గొర్రెల గురించి ప్రభుత్వం ఎలాంటి స్పష్టత ఇవ్వడంతో గొల్ల, కుర్మలు ఆందోళన చెందుతున్నారు. పలువురు తమ డీడీలు వాపస్ ఇవ్వాలంటూ ప్రజావాణిలో మొరపెట్టుకోగా, మరికొందరు కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. డీడీల విషయమై పశుసంవర్థక శాఖాధికారులపై ఒత్తిడి మేరకు కలెక్టర్ ఆదేశాల మేరకు ఇప్పటి వరకు 300 మంది లబ్ధిదారులు చెల్లించిన డీడీలను వాపస్ ఇచ్చారు. మిగతా వారికి కూడా చెల్లించేందుకు ప్రక్రియను చేపడుతున్నామని జిల్లా పశుసంవర్థక శాఖాధికారి డాక్టర్ రవీందర్ 'ఆంధ్రజ్యోతి'కి తెలిపారు. ప్రభుత్వం సబ్సిడీ గొర్రెలను ఇచ్చేందుకు ముందుకు వస్తే వెంటనే డీడీలు చెల్లించేందుకు సిద్ధంగా ఉండాలని లబ్ధిదారులకు తెలిపామని అన్నారు. ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందనలేని కారణంగానే తాము చెల్లించిన డీడీలను వాపస్ తీసుకుంటున్నామని లబ్ధిదారులు తెలిపారు. ఈ విషయమై ప్రభుత్వం స్పందించి సబ్సిడీ గొర్రెల పథకంపై స్పష్టత ఇవ్వాలని కోరుతున్నారు.

చివరి ఆయకట్టుకు సాగునీరు అందించాలి

- వేసవిలో తాగునీటి సమస్య లేకుండా చర్యలు
- జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో జడ్పీ చైర్మన్ పుట్ట మధు



సమావేశంలో మాట్లాడుతున్న జడ్పీ చైర్మన్ పుట్ట మధు

6

ప్రధాని మోదీ చేతుల మీదుగా.. తెలంగాణ ఎన్టీపీసీ జాతికి అంకితం

- ఆదిలాబాద్ నుంచి వర్చువల్‌గా ప్రారంభం



తెలంగాణ ఎన్టీపీసీని జాతికి అంకితం చేస్తున్న ప్రధాని మోదీ

జ్యోతినగర్, మార్చి 4 : రామగుండంలోని ఎన్టీపీసీకి చెందిన తెలంగాణ సూపర్ థర్మల్ పవర్ ప్రాజెక్టు(టీఎస్‌టీపీపీ)ను ప్రధాని నరేంద్ర మోదీ సోమవారం జాతికి అంకితం చేశారు. ఆదిలాబాద్ నుంచి టీఎస్‌టీపీపీలోని 800 మెగావాట్ల రెండో యూనిట్‌ను వర్చువల్ విధానంలో ప్రధాని జాతికి అంకితం చేశారు. ఈసందర్భంగా రామగుండం ఎన్టీపీసీ పీటీఎస్‌లోని కాకతీయ ఆడిటోరియంలో ప్రధాని చేతుల మీదుగా జాతికి అంకితం చేసే కార్యక్రమాన్ని లైవ్ ద్వారా స్ర్కీన్‌పై ప్రదర్శించారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ ప్రసంగిస్తూ తెలంగాణ సూపర్ థర్మల్ పవర్ ప్రాజెక్టు రాష్ట్ర అవసరాలను తీరుస్తుందన్నారు. 85 శాతం విద్యుత్ తెలంగాణకే సరఫరా చేస్తారని తెలిపారు. తెలంగాణతోపాటు దేశంలో 24 గంటల నిరంతర విద్యుత్ సరఫరాకు సర్కారు కృషి చేస్తున్నదన్నారు. కార్యక్రమంలో గవర్నర్ తమిళసై సౌందర్‌రాజన్, కేంద్రమంత్రి జి కిషన్‌రెడ్డి, ఆదిలాబాద్ ఎంపీ, ఎమ్మెల్యేలు బాపూరావు, శంకర్ పాల్గొన్నారు. ఎన్టీపీసీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రామగుండం మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్, జడ్పీటీసీ కందుల సంధ్యారాణి, కార్పొరేటర్ కొలిపాక సుజాత, ఎన్టీపీసీ ఎన్‌బీసీ సభ్యుడు బాబర్ సలీంపాషా, టీఎస్‌టీపీపీ, రామగుండం ఎన్టీపీసీకి చెందిన జీఎంలు, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు. కాగా, టీఎస్‌టీపీపీ స్టేజ్-1లో రెండు 800 మెగావాట్ల యూనిట్లు పనిచేస్తున్నాయి. 800 మెగావాట్ల ఒకటో యూనిట్‌ను గత ఏడాది అక్టోబరు 3న ప్రధాని మోదీ జాతికి అంకితం చేశారు. స్టేజ్-1ను 10 వేల కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించారు. ప్రాజెక్టుకు సింగరేణి నుంచి బొగ్గు, ఎల్లంపల్లి శ్రీపాద ప్రాజెక్టు(గోదావరి) నుంచి పైప్‌లైను ద్వారా నీటిని సరఫరా చేస్తారు.

టీఎస్‌టీపీపీ స్టేజ్- 2 నిర్మాణానికి పూర్తి సహకారం:సీఎం

2400 మెగావాట్ల స్టేజ్-2 తెలంగాణ సూపర్ థర్మల్ పవర్ ప్రాజెక్టు నిర్మాణానికి కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి సహకారాన్ని అందిస్తుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. టీఎస్‌టీపీపీ జాతికి అంకితం చేసే కార్యక్రమంలో పాల్గొన్న సీఎం ప్రసంగించారు. కొత్త యూనిట్ల నిర్మాణానికి అవసరమైన అనుమతులు, సౌకర్యాలను కల్పిస్తామని హామీ ఇచ్చారు. తెలంగాణ ప్రాజెక్టు మొదటి దశలో పూర్తయిన 1600 మెగావాట్ల ప్లాంటు నుంచి 85 శాతం రాష్ట్రానికే కేటాయించడం వల్ల రాష్ట్ర విద్యుత్ అవసరాలు తీరుతాయన్నారు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం ప్రకారం 4,000 మెగావాట్ల ప్రాజెక్టు నిర్మించాల్సి ఉండగా, గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా 10 ఏళ్లలో 1600 మెగావాట్లకే పరిమితమైందన్నారు. టీఎస్‌టీపీపీ రెండో దశను త్వరగా చేపట్టి పూర్తి చేయాలని ముఖ్యమంత్రి కోరారు.



ఎన్టీపీసీలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, అధికారులు

రౌడీషీటర్లు నేర సంస్కృతి వీడకపోతే పీడీ యాక్టు: ఏసీపీ

కోల్‌సిటీ, ఫిబ్రవరి 4: రౌడీషీటర్లు నేర సంస్కృతిని వీడకపోతే కఠినంగా వ్యవహరిస్తామని, పీడీ యాక్టు పెడతామని గోదావరిఖని ఏసీపీ మడక రమేష్ హెచ్చరించారు. సోమవారం గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో రౌడీషీటర్లు, సస్పెక్ట్ షీటర్లకు కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఒక్కొక్కరి వివరాలు, కుటుంబ స్థితిగతులు, ప్రస్తుత వృత్తి గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల స్వేచ్ఛకు భంగం కలిగిస్తూ శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే సహించేది లేదన్నారు. తీరు మార్చుకోకుంటే పీడీ యాక్టు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఆరు నెలలకోసారి రౌడీషీటర్లను బైండోవర్ చేస్తామని, బైండోవర్ ఉల్లంఘించిన వారికి రెండు లక్షల రూపాయల జరిమానా విధిస్తామన్నారు. రౌడీషీటర్లు ప్రతీ నెల 1, 16తేదీల్లో తప్పనిసరిగా పోలీస్ స్టేషన్‌లో హాజరుకావాలని, ఎవరైనా సివిల్, క్రిమినల్ తగాదాలు, భూవివాదాల్లో తలదూర్చితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతిఒక్కరూ సత్ప్రవర్తనతో మెలగాలని, సత్ప్రవర్తన కలిగి ఉండే వారిపై షీట్లు తొలగిస్తామన్నారు. కార్యక్రమంలో గోదావరిఖని వన్‌టౌన్ సీఐలు ఇంద్రసేనారెడ్డి, రవీందర్, ఎస్ఐలు సమ్మయ్య, సుగుణాకర్ పాల్గొన్నారు.

డీర్‌పార్కుకు నెమలి అప్పగింత

ధర్మారం, మార్చి 4: మండల కేంద్రంలోని క్రీడా ప్రాంగణం సమీపంలో వరి పొలం వద్ద సోమవారం జాతీయ పక్షి నెమలి నడవలేని స్థితిలో కనిపించగా ధర్మారంకు చెందిన దేవి వంశీకృష్ణ గమనించి అటవీశాఖ అధికారులకు సమాచారం అందించారు. అటవీశాఖ వాచర్ అక్కడికి చేరుకుని కటికెనపల్లిలో పశువైద్యాధికారితో నెమలికి ప్రాథమిక చికిత్స చేయించారు. అనంతరం కరీంనగర్‌లోని డీర్ పార్క్‌లో అప్పగించారు.

దరఖాస్తుల గడువు 11వరకు పొడిగింపు

కాల్వశ్రీరాంపూర్, మార్చి 4: మండలంలోని మల్యాల ఆదర్శ పాఠశాలలో ఆరు నుంచి 10 వరకు చదువుకునే విద్యార్థులకు ఆన్‌లైన్ దరఖాస్తులు ఈ నెల 11వరకు ప్రభుత్వం పొడగించినట్లు ప్రిన్సిపాల్ శ్రీనివాస్ తెలిపారు. ఆదర్శ పాఠశాలలో చదువుకునే ఆసక్తి ఉన్న విద్యార్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలన్నారు. ఏమైనా సమస్యలుంటే 9912287417 నంబర్‌లో సంప్రదించాలని తెలిపారు.

మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

పెద్దపల్లిటౌన్, మార్చి 4: రాష్ట్రంలో మున్నూర్‌కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండా దేవయ్య పటేల్ డిమాండ్ చేశారు. పెద్దపల్లి ప్రెస్ క్లబ్‌లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో దేవయ్య మాట్లాడారు. అత్యధిక శాతం ఉన్న మున్నూరు కాపులకు ఆశించిన రీతిలో ప్రయోజనాలు ప్రభుత్వాల నుంచి అందడంలేదని, మున్నూరు కాపుల్లో చైతన్యంతో రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలన్నారు. ఐదు వేల కోట్ల రూపాయలతో మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో 40 లక్షలకు పైగా మున్నూరు కాపులు ఉన్నారని, రాష్ట్ర జనాభాలో 20 శాతం ఉన్న కాపులు ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. మున్నూరు కాపు బాల బాలికల కోసం ప్రతి జిల్లా కేంద్రంలో హాస్టళ్లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కాపులను రాజకీయాల్లో ఎదగకుండా అణచివేస్తున్నారన్నారు. మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షుడు మల్క రామస్వామి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ మున్సిపల్ చైర్మన్ ఎల్ రాజయ్య, సీనియర్ నాయకులు మాజీ జడ్పీటీసీ ఈర్ల కొమురయ్య, వాణి, జిల్లా కార్యదర్శి తూముల శ్రీనివాస్, కాపు అభివృద్ధి పోరం రాష్ట్ర అధ్యక్షుడు ఎడ్ల రవి, రాష్ట్ర యువత అధ్యక్షుడు బండి సంజీవ్, రాష్ట్ర యువత కన్వీనర్ చింతపండు మహేందర్, ఆకుల స్వామి వివేక్ పటేల్, రాష్ట్ర కార్యదర్శి ఆకుల బాలకృష్ణ పాల్గొన్నారు.

పెద్దపల్లి ఎంపీ టికెట్ 'కొప్పుల'కే

- తొలి జాబితాలోనే ప్రకటించిన కేసీఆర్
- తొలిసారిగా పార్లమెంట్ బరిలోకి..



(ఆంధ్రజ్యోతి, పెద్దపల్లి)

వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో పెద్దపల్లి నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పోటీ చేయబోతున్నారు. ఈ మేరకు సోమవారం పార్టీ అధినేత కేసీఆర్ ఆయన పేరును ప్రకటించారు. కొప్పుల ఈశ్వర్ పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేయడం ఇదే మొదటిసారి. ఇప్పటి వరకు ఏడుసార్లు అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసిన ఆయన ఆరుసార్లు వరుస విజయాలు సాధించారు. మూడు నెలల క్రితం జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఒకసారి ఓటమి చెందాడు. మొదటి విడతలో కరీంనగర్, మహబూబ్‌నగర్, ఖమ్మంతో పాటు పెద్దపల్లి స్థానానికి అభ్యర్థులను ప్రకటించారు. గత ఎన్నికల్లో ఇక్కడి నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేసి గెలుపొందిన బొర్లకుంట వెంకటేశ్ నేత ఈసారి తనకు పార్టీ టికెట్ దక్కదని భావించి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆయన పార్టీలో ఉన్న సమయంలోనే మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్‌కే టికెట్ ఇస్తారనే ప్రచారం జరుగుతూ వచ్చింది. ఇక్కడి నుంచి మాజీ ఎంపీ, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ పేరు కూడా వినబడినప్పటికీ, ఆయన మీద ప్రజల్లో వ్యతిరేకత ఉండడం, ఈశ్వర్ స్థానికుడు కావడంతో పాటు సింగరేణి కార్మికులతో సత్సంబంధాలు కలిగి ఉండడంతో పార్టీ అధినేత ఆయన వైపే మొగ్గు చూపారు. తెలంగాణ రాష్ట్ర సమితి ఆవిర్భావం నుంచి పార్టీలో పనిచేస్తున్న ఈశ్వర్ సౌమ్యుడు, మృదుస్వభావి, అందరిని కలుపుకుని వెళ్లగలరనే పేరు ఉంది. సింగరేణి కార్మికుడిగా పనిచేసిన కొప్పుల ఈశ్వర్ తెలుగుదేశం పార్టీ ద్వారా రాజకీయ అరంగేట్రం చేశారు. 1994లో టీడీపీ అభ్యర్థిగా నాటి మేడారం నియోజకవర్గం నుంచి పోటీ చేసి టీడీపీ రెబల్ అభ్యర్థిగా పోటీ చేసిన మాలెం మల్లేశం చేతిలో ఓటమి చెందారు. 1999లో టీడీపీ టికెట్ మాతంగి నర్సయ్యకు దక్కింది. 2001లో టీఆర్ఎస్ ఏర్పాటు కావడంతో కొప్పుల ఈశ్వర్ ఆ పార్టీలో చేరి తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నారు. 2004లో జరిగిన ఎన్నికల్లో ఆయన తొలిసారిగా మేడారం నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందారు. 2008 ఉప ఎన్నికల్లో కూడా గెలిచారు. నియోజకవర్గాల పునర్విభజన అనంతరం 2009లో ధర్మపురి నియోజకవర్గాన్ని ఎస్సీలకు రిజర్వు చేశారు. అప్పటి నుంచి ఆయన అక్కడి నుంచి పోటీ చేసి గెలుపొందారు. ఆ తర్వాత 2010 ఉప ఎన్నికల్లో, తెలంగాణ ఏర్పడిన తర్వాత జరిగిన 2014, 2018లో ఎన్నికల్లో కూడా గెలుపొందారు. 2004 నుంచి వరుస విజయాలతో విజయం సాధిస్తూ వచ్చారు. 2014లో ప్రభుత్వ విప్‌గా. 2018 నుంచి రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రిగా ఆయన పనిచేశారు. మూడు నెలల క్రితం జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఆయన ఓటమి చెందారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ అధికారం కోల్పోవడంతో పార్లమెంట్ ఎన్నికల్లో సత్తా చాటాలని భావిస్తున్నది. పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ స్థానాలను కాంగ్రెస్ పార్టీ క్లీన్‌స్వీప్ చేయడంతో, ఆ పార్టీకి ధీటుగా బలమైన అభ్యర్థిని రంగంలోకి దింపాలని కేసీఆర్ ఆలోచన చేశారు. ఆ మేరకు కొప్పుల పేరును అధికారికంగా ప్రకటించారు. ఈశ్వర్‌కే టికెట్ ప్రకటించడంతో ఆ పార్టీకి చెందిన నాయకుల, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అబద్దాలు చెప్పి అధికారంలోకి వచ్చిందని, ఇప్పటి వరకు రైతుబంధు పూర్తిగా రైతుల ఖాతాల్లో ఇవ్వలేదని, మేడిగడ్డ బ్యారేజీని రిపేర్ చేయడం లేదని రైతులు మండిపడుతున్నారని, అప్పుడే కాంగ్రెస్ ప్రభుత్వంపై వ్యతిరేకత పెరిగిందని పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ జెండా ఎగరడం ఖాయమని బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

● బీఆర్ఎస్ నాయకుల సంబరాలు..

గోదావరిఖని: పెద్దపల్లి పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థిగా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను ప్రకటించడాన్ని హర్షిస్తూ గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో కార్పొరేటర్ పెంట రాజేష్, సీనియర్ నాయకుడు పీటీ స్వామి ఆధ్వర్యంలో బాణాసంచా కాల్చి మిఠాయిలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ ఎంపీ అభ్యర్థిగా ఈశ్వర్‌ను ప్రకటించడం పట్ల మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిల్లి రమేష్, చల్లగురుగుల మొగిలి, నూతి తిరుపతి, తోకల రమేష్, నవీన్, ఎల్లయ్య, శరత్, తిమోతి, సట్టు శ్రీను, రాయలింగు, కనకరాజు, పద్మ పాల్గొన్నారు.

● మాజీ ఎమ్మెల్యే హర్షం...

పెద్దపల్లి పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థిగా కొప్పుల ఈశ్వర్‌ను ప్రకటించడంపై మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ఈశ్వర్ గెలుపు కోసం గులాబీ సైనికులు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.



సంబరాలు నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

రామగుండం బల్దియా 'హస్త'గతం

- ● కాంగ్రెస్‌లో చేరిన మేయర్, 15మంది కార్పొరేటర్లు
- ● చేరికకు మరో 10మంది కార్పొరేటర్ల సిద్ధం

కోల్‌సిటీ, మార్చి 4: రామగుండం నగరపాలక సంస్థ హస్తగతమైంది. బీఆర్ఎస్‌కు చెందిన మేయర్ బంగి అనిల్‌కుమార్‌తో పాటు ఆ పార్టీకి చెందిన 15మంది కార్పొరేటర్లు సోమవారం కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ ఆధ్వర్యంలో హైదరాబాద్ గాంధీ భవన్‌లో కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, ప్రభుత్వ సలహాదారు హర్కార వేణుగోపాల్‌రావు సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. దీపాదాస్ మున్షీ వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్పొరేటర్లు దాతు శ్రీనివాస్, సాగంటి శంకర్, ఇంజపురి పులేందర్, బాల రాజ్‌కుమార్, వేగోళపు రమాదేవి, దుబాసి లలిత, కల్వల శిరీష, దొంత శ్రీనివాస్, కొమ్ము వేణు, జెట్టి జ్యోతి, గణముక్కుల మహాలక్ష్మి, మేకల సదానందం, నీల పద్మ, పొన్నం విద్య, మాజీ కార్పొరేటర్ కుంట సాయి పార్టీలో చేరారు. ఈ సందర్భంగా దీపాదాస్ మున్షీ మాట్లాడుతూ కాంగ్రెస్ విధానాలు, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాలన నచ్చి కాంగ్రెస్‌లో చేరుతున్న రామగుండం బీఆర్ఎస్ నేతలను కాంగ్రెస్‌లోకి ఆహ్వానిస్తున్నట్టు ఆమె పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో పార్టీ ఎంపీలను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆమె సూచించారు. మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ ఆధ్వర్యంలో రామగుండం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందన్నారు. రామగుండంలో బీఆర్ఎస్ ఖాళీ అయ్యిందని, కోల్‌బెల్ట్‌లో స్థానం లేకుండా పోయిందన్నారు. రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ మాట్లాడుతూ కాంగ్రెస్ రెండు నెలల పాలనలోనే ఆరు గ్యారంటీలకు గాను నాలుగు గ్యారంటీలను అమలు చేసిందన్నారు. మరో రెండు గ్యారంటీలను కూడా అమలు చేసేందుకు సిద్ధంగా ఉందని ఆయన పేర్కొన్నారు. రామగుండం అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎన్నో నిధులు ఇస్తున్నారని, రామగుండం అభివృద్ధిని ఆకాంక్షించి ప్రజల ఆకాంక్షల మేరకు కార్పొరేటర్లు కాంగ్రెస్‌లో చేరారన్నారు. రానున్న రోజుల్లో రామగుండంలో బీఆర్ఎస్ పూర్తిగా ఖాళీ అవుతుందని ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన రామగుండం మేయర్, కార్పొరేటర్లు సాయంత్రం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిశారు. ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ వారిని ముఖ్యమంత్రికి పరిచయం చేశారు. నగర కాంగ్రెస్ అధ్యక్షుడు బొంతల రాజేష్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు తిప్పారపు శ్రీనివాస్, కార్పొరేటర్లు మహంకాళి స్వామి, ముస్తాఫా, నాయకులు మారెల్లి రాజిరెడ్డి, పాతిపెల్లి ఎల్లయ్య, పెద్దెల్లి ప్రకాష్ తదితరులు ఉన్నారు.





కాంగ్రెస్‌లో చేరిన మేయర్ అనిల్‌కుమార్, కార్పొరేటర్లు, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో బీఆర్ఎస్ కార్పొరేటర్ శ్రీనివాస్

● అవిశ్వాసం లేకుండానే 'అధికార' మార్పిడి..

రామగుండం నగరపాలక సంస్థ పరిధిలో బీఆర్ఎస్ గూడు రోజు రోజుకు ఖాళీ అవుతోంది. కోల్‌బెల్ట్‌లోనే ఏకైక కార్పొరేషన్ అయిన రామగుండం ఇప్పుడు హస్తగతమైంది. ఇప్పటికే కోల్‌బెల్ట్ జిల్లాల్లో మున్సిపాలిటీలు అవిశ్వాసంతో కాంగ్రెస్ పరమయ్యాయి. రామగుండంలో మాత్రం ఎలాంటి అవిశ్వాసం లేకుండానే, భవిష్యత్‌లో అవిశ్వాసానికి తావులేకుండానే అధికార మార్పిడి జరిగింది. నగరపాలక సంస్థ మేయర్ పీఠం బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ వశమైంది. బీఆర్ఎస్‌కు చెందిన కీలక కార్పొరేటర్లు కాంగ్రెస్‌లో చేరారు. కొన్నిరోజులుగా బీఆర్ఎస్ నాయకత్వంపై వీరు అసంతృప్తితో ఉన్నారు. పార్టీ వీడే ఆలోచనలో ఉన్న వారితో సైతం సంప్రదింపులు జరిపే నాయకత్వం కూడా లేకుండా పోయింది. గతంలో మాజీమంత్రి కొప్పుల ఈశ్వర్ కార్పొరేటర్లతో మాట్లాడారు. ప్రస్తుతం ఆ పరిస్థితి కూడా లేదు. మరికొందరు కార్పొరేటర్లు సైతం బీఆర్ఎస్‌ను వీడేందుకు సిద్ధంగా ఉన్నారు. పార్లమెంట్ ఎన్నికలకు ముందు రెండోవిడతగా మరికొందరు కార్పొరేటర్లు కాంగ్రెస్‌లో చేరే అవకాశం ఉంది.

● దళిత బంధు లావాదేవీలతో కొందరికి బ్రేక్

రామగుండం నగరపాలక సంస్థకు చెందిన బీఆర్ఎస్ కార్పొరేటర్లు కొందరు దళిత బంధులో పెద్దఎత్తున లావాదేవీలు జరిపారు. దళిత బంధు ఇప్పిస్తామని ఆశావాహుల నుంచి లక్షల్లో వసూలు చేశారు. కీలకమైన ఐదుగురు కార్పొరేటర్లు ఈ వ్యవహారాలతో సంబంధాలు ఉన్నట్టు తెలుస్తోంది. వీరిలో ఇద్దరు కార్పొరేటర్లు అయితే కనీసంగా 20 నుంచి 30మంది దగ్గర వసూలు చేసినట్టు చర్చ జరుగుతోంది. వసూలు చేసిన సొమ్ములో పంపకాలు జరగడం, ఆ సొమ్ము పార్టీలు మారితే వాపసు వచ్చే పరిస్థితి లేకపోవడంతో డోలాయనంలో ఉన్నట్టు తెలుస్తోంది. దళితబంధు వసూళ్లపై ఫిర్యాదులు వచ్చిన పలువురు కార్పొరేటర్లకు రామగుండం శాసనసభ్యుడు రాజ్‌ఠాకూర్ కాంగ్రెస్‌లో చేర్చుకునేందుకు నో చెప్పినట్టు తెలుస్తోంది. బాధితులకు సొమ్ములు వాపసు ఇచ్చిన తరువాతే చేర్చుకుంటానని సంకేతాలు ఇచ్చినట్టు సమాచారం.

ఆంధ్రజ్యోతి CLASSIFIEDS

LOSS OF DOCUMENT

I, KANDI KANAKAMMA W/O. KANDI MALLESHAM R/O. H.NO. 2-2-1125/43, VIDYA NAGAR, HYDERABAD - 500044. HAVE LOST MY ORIGINAL LAND REGISTRATION DOCUMENT NO.6057/1984, HAYATHNAGAR(1502). I WAS PROCEEDING ON AUTO LMD COLONY MAIN ROAD TO REALATIVE HOME IN SAME VILLAGE ON DT: 10-02-2024. IF FOUND. CONT: 9848102334

AJK-15043

CHANGE OF NAME

I, THE UNDERSIGNED PAVANI PULLURU (NEW NAME) PREVIOUSLY SHIVARANJANI DARAM (OLD NAME), W/O. SRINIVAS PULLURU, R/O: H.NO: 4-4-44, GRAIN MARKET ROAD, JAMMIKUNTA, KARIMNAGAR DISTRICT - 505122. TELANGANA AND SOLEMNLY DECLARE.

AJK-15042

శ్రీ మహర్షి మ్యారేజ్ బ్యూరో

మీ అమ్మాయి/అబ్బాయికి పెళ్ళి సంబంధం కోసం వెతుకుతున్నారా...? అన్ని కులాల వారికి పెళ్ళి సంబంధాలు కుదుర్చబడును. సంప్ర : శ్రీ మహర్షి మ్యారేజ్ బ్యూరో, అయ్యప్ప గుడి వెనుక, పెద్దపల్లి. సెల్ : 98481 72828

AJK-185561

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధంలేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా / ఇతరత్రా నమ్మించబడిన / క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/ యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడివిటి

3+2 స్కీం కలదు

ఆంధ్రజ్యోతిలో క్లాసిఫైడ్ ప్రకటనలకై సంప్రదించండి
కరీంనగర్ :- సెల్ : 99854 10640
జగిత్యాల :- సెల్: 99854 11262
మెట్‌పల్లి :- సెల్: 70131 42966
వేములవాడ, సిరిసిల్ల :- సెల్: 99854 11063
పెద్దపల్లి :- 95509 00238

పెండింగ్ బిల్లులు చెల్లించాలని
పురుగుల మందు డబ్బాతో మాజీ సర్పంచ్ నిరసన



పురుగుల మందు డబ్బా లాక్కుంటున్న పోలీసు

తిమ్మాపూర్, మార్చి4: కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల కార్యాలయం ఎదుట మన్నెంపల్లి గ్రామ మాజీ సర్పంచ్ మేడి అంజయ్య పెండింగ్ బిల్లులు చెల్లించాలని పురుగుల డబ్బాతో నిరసన తెలిపాడు. సోమవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో తిమ్మాపూర్ మండల సర్వసభ్య సమావేశం జరుగుతుండగా మన్నెంపల్లి మాజీ సర్పంచ్ మేడి అంజయ్య పురుగుల మందు డబ్బాతో అక్కడికి వచ్చాడు. గమనించిన పోలీసులు పురుగుల మందు డబ్బా లాగేసుకుని అతన్ని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. తిరిగి సొంత పూచీకత్తుపై విడుదల చేసినట్లు సీఐ స్వామి తెలిపారు. ఈ సందర్భంగా అంజయ్య మాట్లాడుతూ గత ప్రభుత్వంలో భార్య పుస్తెల తాడు కుదువపెట్టి, అప్పులు చేసి గ్రామంలో అభివృద్ధి పనులు చేపట్టానని తెలిపారు. దానితోనే కేంద్ర, రాష్ట్ర అవార్డులు తిమ్మాపూర్ మండలానికి వచ్చాయని అన్నారు. సొంత నిధులు ఖర్చుపెట్టి గ్రామాలను అభివృద్ధి చేస్తే ఇప్పటికీ బిల్లులు రాలేదని ఆవేదన వ్యక్తం చేశాడు. కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించి సర్పంచ్‌ల పెండింగ్ బిల్లులను మంజూరు చేయాలని కోరాడు. కొందరు మాజీ సర్పంచ్‌లు బిల్లులపై నిరసన తెలిపేందుకు వచ్చే అవకాశం ఉందని ముందస్తుగా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

కాళేశ్వరం ఆలయ ఇన్‌చార్జి ఈవోగా ఎండపెల్లి మారుతి



ఎండపెల్లి మారుతి

కరీంనగర్ కల్చరల్, మార్చి 4: ఉమ్మడి జిల్లాకు చెందిన ప్రసిద్ధ శైవక్షేత్రం కాళేశ్వర దేవస్థానం ఇన్‌చార్జి ఈవోగా ఎండపెల్లి మారుతికి బాధ్యతలు అప్పగిస్తూ దేవాదాయ శాఖ రాష్ట్ర కమిషనర్ నుంచి ఉత్తర్వులు అందాయి. మారుతి కరీంనగర్ సాయినగర్ విజయగణపతి సాయిబాబా ఆలయంతో పాటు మరో రెండు ఆలయాలకు ఈవోగా ఉన్నారు. కాళేశ్వరం ఈవోగా ఉన్న మహేశ్ మార్చి 13 వరకు 15 రోజుల పాటు సెలవుపై వెళ్లడంతో పాటు శివరాత్రి జాతర సమీపిస్తుండటంతో ఈ తాత్కాలిక నియామకం చేపట్టారు.

మహాశివరాత్రి శుభాకాంక్షలతో
ఈనెల 8న బ్రహ్మాండమైన విడుదల



సుదర్శన్ 35 ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

GLOBAL CINEMAS LLP

మహాశివరాత్రి శుభాకాంక్షలతో
ఈనెల 8న బ్రహ్మాండమైన విడుదల




SUCHIN CINEMAS 9030161717

మహాశివరాత్రి శుభాకాంక్షలతో
ఈనెల 8న బ్రహ్మాండమైన విడుదల



B M CREATIONS RELEASE

మహాశివరాత్రి శుభాకాంక్షలతో
ఈనెల 8న బ్రహ్మాండమైన విడుదల



దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

మహాశివరాత్రి శుభాకాంక్షలతో
ఈనెల 8న బ్రహ్మాండమైన విడుదల



SRI LAKSHMI GAYATRI FILMS 9391176659

మహాశివరాత్రి శుభాకాంక్షలతో
ఈనెల 8న బ్రహ్మాండమైన విడుదల



సప్తగిరి 70ఎంఎం - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

SUPER HIT నేడే చూడండి



సుదర్శన్ 35ఎంఎం -ఎ/సి ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్ 11.00,2.30,6.00,9.30
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

మహాశివరాత్రి శుభాకాంక్షలతో
ఈనెల 9న బ్రహ్మాండమైన విడుదల



శాంతి 70 ఎంఎం - నారాయణగూడ

SUPER HIT నేడే చూడండి



సంధ్య 70 ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

MYTHRI MOVIE DISTRIBUTORS LLP

అర్చక, ఉద్యోగులకు హెల్త్ ఇన్సూరెన్స్

» అర్చక వెల్ఫేర్ బోర్డు తీర్మానం

హైదరాబాద్, మార్చి 4 (ఆంధ్రజ్యోతి): అర్చక, ఉద్యోగులకు ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించేందుకు అర్చక వెల్ఫేర్ బోర్డు తీర్మానం చేసింది. బోర్డు చైర్మన్ నవీన్ మిట్టల్, దేవాదాయశాఖ కమిషనర్ అనిల్ కుమార్, విశ్రాంత హైకోర్టు జడ్జి వామన్‌రావు ఇతర అధికారులు సచివాలయంలో సోమవారం సమావేశమై పలు కీలక అంశాలపై చర్చించారు. అర్చక, ఉద్యోగుల సంక్షేమానికి సంబంధించిన పలు అంశాలు ఈ సమావేశంలో కొలిక్కి వచ్చాయి. ప్రధానంగా, దేవాదాయశాఖ పరిధిలో విధులు నిర్వహిస్తూ గ్రాంట్ ఇన్ ఎయిడ్ పద్దులో వేతనాలు పొందుతున్న అర్చక, ఉద్యోగులకు హెల్త్ ఇన్సూరెన్స్ కల్పించాలని తీర్మానం చేశారు. అయితే, ఒకేసారి అందరికి కాకుండా దశల వారిగా అమలు చేయాలనే నిర్ణయానికి వచ్చారు. మొదటి విడతలో రూ.50 వేలలోపు వేతనం ఉన్నవారికి, అనంతరం పలు దఫాల్లో మిగతా వారికి హెల్త్ ఇన్సురెన్స్ కల్పించనున్నారు. ఇందుకోసం అన్ని జిల్లాల నుంచి అర్చక, ఉద్యోగుల సమాచార సేకరణ ప్రక్రియ తక్షణం ప్రారంభించాలని దేవాదాయశాఖ అధికారుల్ని కోరారు.

బీఆర్ఎస్‌కు భవిష్యత్తు లేదు: కిషన్ రెడ్డి

ఆదిలాబాద్, మార్చి 4 (ఆంధ్రజ్యోతి): తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీకి అసలు భవిష్యత్తే లేదని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. సోమవారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన విజయ సంకల్ప సభలో ఆయన మాట్లాడారు. ఆదిలాబాద్ అంటేనే ఆదివాసీల గడ్డగా పేరుందని, ఈ ప్రాంతంలో కొమురంభీం, రాంజీ గోండు స్ఫూర్తిగా ఎన్నో పోరాటాలు జరిగాయని గుర్తు చేశారు. బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని పేర్కొన్నారు. దేశ ప్రజల ఆశీస్సులతో మూడోసారి నరేంద్ర మోదీ ప్రధాని కావడం ఖాయమన్నారు. అనేక హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్‌కు కూడా భవిష్యత్ లేదని ఆయన అన్నారు.

గతేడాది యాసంగి సీఎంఆర్ గడువు పెంపు

» మే 15 తేదీ వరకు అవకాశం కల్పించిన కేంద్రం

హైదరాబాద్, మార్చి 4 (ఆంధ్రజ్యోతి): గతేడాది(2022- 23) యాసంగి సీజన్‌కు సంబంధించిన కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్) డెలివరీ గడువును రానున్న మే నెల 15 తేదీ వరకు పెంచుతూ కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. సీఎంఆర్ గడువు పెంచాలని గత ఫిబ్రవరి నెల 23 తేదీన రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి రాసిన లేఖను పరిగణనలోకి తీసుకొని ఈ ఉత్తర్వులు ఇచ్చింది. బియ్యం రీసైక్లింగ్ చేయకుండా చర్యలు తీసుకోవాలని, మిల్లుల వారీగా లిఖితపూర్వకంగా షెడ్యూలు తీసుకొని, ఎఫ్‌సీఐకి డెలివరీ చేలా చర్యలు తీసుకోవాలని సూచించింది. ఎఫ్‌సీఐ క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేయాలని, డెలివరీ సమయంలో బియ్యాన్ని పరీక్షించి తీసుకోవాలని కూడా ఉత్తర్వుల్లో పేర్కొంది. ఈ ఉత్తర్వుల ఆధారంగా రాష్ట్ర పౌరసరఫరాలశాఖ కమిషనర్ డీఎస్ చౌహాన్.. వివిధ జిల్లాల మేనేజర్లు, డీఎస్‌వోలకు సోమవారం సర్క్యులర్ జారీచేశారు. యాసంగి సీజన్‌కు సంబంధించిన ధాన్యంలో ఇటీవల టెండర్లు పిలిచిన 35 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని మినహాయించి.. మిల్లింగ్ ప్రక్రియ చేపట్టేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

5-6 నెలల తర్వాత..
ఈ సర్కారుండదు

(మొదటి పేజీ తరువాయి)

నియోజకవర్గాలకు చెందిన బీఆర్ఎస్ ముఖ్య నేతలతో ఆయన సమావేశమయ్యారు. పార్టీ నేతలతో పలు అంశాలపై చర్చించారు. సిటింగ్ ఎంపీలు నామా నాగేశ్వరరావుకు ఖమ్మం, మహబూబాబాద్‌లో మాలోతు కవితకు మరోసారి పోటీకి అవకాశం ఇవ్వాలని ఈ భేటీలో ఏకగ్రీవంగా తీర్మానించారు. అదేవిధంగా ఖమ్మం, మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గాల ఎన్నికల ఇన్‌చార్జులుగా పల్లా రాజేశ్వర్ రెడ్డి, వద్దిరాజు రవిచంద్ర, బండి పార్థసారధిరెడ్డిని నిర్ణయించారు. ఈ సందర్భంగా కేసీఆర్ మాట్లాడుతూ.. కొద్దిరోజుల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత మొదలైందని, వారిపై ఉండే వ్యతిరేకతను బీఆర్ఎస్‌కు అనుకూలంగా మార్చుకుని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేద్దామని పార్టీ శ్రేణులతో అన్నారు. బీఆర్ఎస్‌ను వీడుతున్న వారివల్ల పార్టీకి ఎటువంటి నష్టం ఉండబోదని.. అలాంటి పరిణామాలను చూసి ఆందోళన చెందాల్సిన పని లేదన్నారు. 12న కరీంనగర్‌లో భారీ బహిరంగ సభ నిర్వహించిన అనంతరం.. ఖమ్మంలోనూ బహిరంగ సభ చేపడతామని తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పార్టీ ఓడిపోయినా.. అధైర్యపడాల్సిన పనిలేదని, నాయకులు ధైర్యంతో ముందడుగు వేయాలని సలహా ఇచ్చారు. పార్టీని పటిష్ఠం చేసుకోవడంలో భాగంగా ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికీ ముగ్గురితో సమన్వయ కమిటీలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. "బీఆర్ఎస్ పాలనలో సాగునీరు, తాగునీరు, విద్యుత్‌ను సమృద్ధిగా అందించడంతోపాటు సంక్షేమ, అభివృద్ధి పథకాల అమలుతో ప్రజలకు చేయాల్సింది చేశాం. అయినప్పటికీ.. వారు మనకు ప్రతిపక్ష పాత్ర ఇచ్చారు. మన విలువ ప్రజలకు తొందరలోనే తెలుస్తుంది" అన్నారు. రాష్ట్రంలో రైతుబంధు, దళితబంధు వంటి పథకాలు



తెలంగాణ భవన్‌లో పార్టీ నేతలతో మాట్లాడుతున్న కేసీఆర్

ఎన్నికల కోసం తేలేదని, ఒక విజన్‌తో తెచ్చానని కేసీఆర్ చెప్పారు.

ఎన్టీఆర్‌లాంటి నేతకే తప్పలేదు..

"రాజకీయాల్లో గెలుపోటములు సహజమే. ఎన్టీఆర్ లాంటి నేతకే ఒడుదొడుకులు తప్పలేదు.. ఆయన ముందు మనమెంత?" అని కేసీఆర్ ఈ భేటీలో వ్యాఖ్యానించినట్లు తెలిసింది. ఉమ్మడి రాష్ట్రంలో పాతాళానికి పడిపోయి కూడా మళ్లీ అధికారంలోకి వచ్చిన టీడీపీని చూసి నేర్చుకోవాల్సింది చాలా ఉందని పేర్కొన్నారు. "అప్పట్లో టీడీపీ మన పార్టీ కంటే దారుణంగా ఓటమి చవిచూసింది. అయినప్పటికీ.. తప్పులను సరిదిద్దుకొని తిరిగి చేజిక్కించుకుంది" అని పార్టీ శ్రేణులకు గుర్తుచేశారు. "అసెంబ్లీ ఎన్నికల్లో మనం ఓడిపోవడం కూడా మంచిదే.. గుర్రం ఏదో.. గాడిదేదో తెలుసుకునే అవకాశం రాష్ట్ర ప్రజలకు వచ్చింది"ని కేసీఆర్ వ్యాఖ్యానించారు. కాగా.. ఈ సమీక్షా సమావేశానికి భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు హాజరు కాలేదు. వెంకటరావు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోవడం లాంఛనమేనన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

నలుగురు అభ్యర్థుల పేర్లు ఖరారు

రెండు రోజుల సమీక్షల అనంతరం కేసీఆర్ తమ పార్టీ తరఫున లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసే నలుగురు అభ్యర్థుల పేర్లు ప్రకటించారు. కరీంనగర్ నుంచి బోయినపల్లి వినోద్‌కుమార్, పెద్దపల్లి నుంచి కొప్పుల ఈశ్వర్, ఖమ్మం నుంచి నామా నాగేశ్వరరావు, మహబూబాబాద్ నుంచి మాలోతు కవిత పోటీ చేస్తారని ఆయన వెల్లడించారు.

కాంగ్రెస్ మోసపూరిత వైఖరిని ప్రజలకు చెప్పండి: హరీశ్

అధికారంలోకి వచ్చి 3 నెలలు కావస్తున్నా ఇచ్చిన హామీల అమలులో కాంగ్రెస్ విఫలమైందని.. అసంపూర్తిగా అమలుచేసిన రెండు, మూడు హామీల చూపించి అన్నీ చేసినట్లు ప్రచారం చేసుకుంటోందని.. రాష్ట్రంలో ఆ పార్టీ అనుసరిస్తున్న మోసపూరిత వైఖరిని క్షేత్రస్థాయిలో ప్రజలకు వివరించి చెప్పాలని పార్టీ నేతలతో మాజీ మంత్రి టి.హరీశ్‌రావు పేర్కొన్నారు. ఖమ్మం, మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గాల నేతలతో కేసీఆర్ సమీక్ష అనంతరం తెలంగాణ భవన్‌లో ఆ రెండు నియోజకవర్గాల అభ్యర్థులు, ముఖ్యనేతలతో హరీశ్ ప్రత్యేకంగా సమావేశమయ్యారు. పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించి అనుసరించాల్సిన కార్యాచరణపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ మోసాలపై ఎక్కడికక్కడ నిలదీయాలని, ప్రజల్లో చర్చ జరిగేలా చూడాలని సూచించారు. గల్లీలో కాంగ్రెస్ ఉన్నా, తెలంగాణ సమస్యలు ఢిల్లీ వేదికగా ప్రశ్నించేందుకు, పరిష్కరించేందుకు బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థులు గెలవాలన్నారు. కాగా.. ఖమ్మం లోక్‌సభ స్థానం నుంచి రాహుల్ గాంధీనే కాక ఎవరు పోటీ చేసినా ఎదుర్కొంటామని.. ఖమ్మం ఎంపీ నామా నాగేశ్వరరావు స్పష్టం చేశారు. పార్లమెంటు ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు బీఆర్ఎస్ వైపే ఉంటారన్నారు.



సిరిసిల్ల జిల్లా నారాయణపూర్‌లో జరిగే రేణుకామాత జమదగ్ని కల్యాణానికి రావాల్సిందిగా కేటీఆర్‌కు ఆహ్వాన పత్రిక అందిస్తున్న గౌడ సంఘం నేతలు

ఎల్ఆర్ఎస్‌పై బీఆర్ఎస్ పోరుబాట

» 6న నియోజకవర్గాల కేంద్రాల్లో ధర్నాలు

» 7న కలెక్టర్లు, ఆర్డీవోలకు వినతిపత్రాలు: కేటీఆర్

హైదరాబాద్, మార్చి 4 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ (లేఅవుట్ రెగ్యులరైజేషన్ స్కీం)పై తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ బీఆర్ఎస్ పోరు బాటకు సిద్ధమవుతున్నట్లు ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రకటించారు. సోమవారం తెలంగాణ భవన్‌లో మాజీ మంత్రులు సి.లక్ష్మారెడ్డి, శ్రీనివాస్‌గౌడ్‌లతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. ఎటువంటి ఫీజు వసూలు చేయకుండా ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ అనుమతులను ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇందుకుగాను తమపార్టీ ఆధ్వర్యంలో ఈనెల 6న అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో, హైదరాబాద్‌లోని జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ కార్యాలయాలవద్ద ధర్నాలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఎల్ఆర్ఎస్ బాధితులను కలుపుకొని ఈ ధర్నాలు విజయవంతం చేయాలని బీఆర్ఎస్ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు. అదేవిధంగా 33 జిల్లాల పరిధిలో ఈనెల 7న జిల్లా కలెక్టర్లు, ఆర్డీవోలను కలిసి వినతిపత్రాలు సమర్పించాలని నిర్ణయించినట్లు కేటీఆర్ పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఎల్ఆర్ఎస్ ఫీజులు చెల్లించాలని చెబితే రక్తమాంసాలు పీలుస్తున్నామని నాడు విమర్శించారన్నారు. గతంలో తాము ఎల్ఆర్ఎస్ తెస్తే కోమటిరెడ్డి వెంకటరెడ్డి కోర్టుకు వెళ్లారని, కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఎల్ఆర్ఎస్‌ను రద్దుచేస్తామని గతంలో భట్టివిక్రమార్క చెప్పారని, నో ఎల్ఆర్ఎస్.. నో టీఆర్ఎస్ అని వ్యాఖ్యానించారని గుర్తు చేశారు. అదేవిధంగా ఉచితంగా భూములను క్రమబద్ధీకరిస్తామని ఉత్తమ్ చెప్పారని, జనం సొమ్ము దోచుకోవడానికి ఎల్ఆర్ఎస్ తెచ్చారని సీతక్కకూడా అన్నారని పేర్కొన్నారు. ప్రజలపై ఆర్థికభారం మోపడానికి రంగం సిద్ధం చేశారని, రాష్ట్ర ప్రజల ద్వారా రూ.20వేల కోట్లు రాబట్టాలని కాంగ్రెస్ ప్రభుత్వం చూస్తోందని కేటీఆర్ ఆరోపించారు.

ఉమ్మడి పాలమూరు నేతలతో కేటీఆర్ భేటీ

త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక, లోక్‌సభ ఎన్నికలకు సంబంధించి పార్టీ కార్యాచరణపై ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా నేతలతో కేటీఆర్ సమావేశమయ్యారు. తెలంగాణ భవన్‌లో సోమవారం నిర్వహించిన ఈ సమావేశంలో మాజీ మంత్రులు నిరంజన్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, ఇతర ముఖ్య నేతలు పాల్గొన్నారు. స్థానిక సంస్థల ఎమ్మెల్సీ నోటిఫికేషన్ విడుదల, నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైంది. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ అభ్యర్థిగా మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి పేరును ప్రస్తావించినట్లు తెలుస్తోంది. పార్టీ అధినేత దృష్టికి తీసుకువెళ్లి.. ఆయన పేరును ఖరారు చేయనున్నట్లు సమాచారం.

బయట పడిన చీకటి ఒప్పందం

» సభలో బీజేపీ, కాంగ్రెస్‌ల నైజం వెల్లడి

» చెవిలో పూలు పెట్టిన మోదీ, రేవంత్

» లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీకి కాంగ్రెస్ సాయం: ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి

హైదరాబాద్, మార్చి 4 (ఆంధ్రజ్యోతి) : బీజేపీ, కాంగ్రెస్ పార్టీల మధ్య ఉన్న చీకటి ఒప్పందం మరోసారి బయట పడిందని, ఆదిలాబాద్ సభలో ప్రధాని నరేంద్ర మోదీ, సీఎం రేవంత్‌రెడ్డి అలై బలై తీసుకున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఆరోపించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి మోదీ వద్ద మోకరిల్లడాన్ని.. యావత్ తెలంగాణ చూసిందని, వారిద్దరి మధ్య ఉండే బడే భాయ్.. చోటే భాయ్ బంధం ప్రజల ముందే బహిర్గతమైందన్నారు. తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో సోమవారం మాట్లాడుతూ పార్లమెంటు ఎన్నికల కోసం కాంగ్రెస్, బీజేపీల మధ్య అవగాహన కుదిరిందని, ఉత్తర తెలంగాణలో బీజేపీకి కాంగ్రెస్ సహాయం చేస్తుందని ఆయన జోస్యం చెప్పారు. తెలంగాణ ప్రజల చెవిలో రేవంత్‌రెడ్డి కాలీఫ్లవర్ పెడితే.. మోదీ కమలం పువ్వు పెట్టారని ఆయన ఎద్దేవా చేశారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఎఫ్ఆర్‌బీఎం పరిమితి దాటి రుణం అడిగితే.. కేంద్రం ఇబ్బంది పెట్టిందని.. అదే రేవంత్‌రెడ్డి సీఎం అయ్యాక తీసుకోవడానికి ఎలా అనుమతించారని ప్రశ్నించారు. ప్రధాని మోదీని సీఎం రేవంత్ ఒక్క మాట కూడా అనరని, మాజీ సీఎం కేసీఆర్‌పై మాత్రం ఒంటికాలితో లేస్తారని ధ్వజమెత్తారు. ప్రధాని మోదీ.. అదానీ బంధంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విమర్శలు చేస్తుంటే.. రేవంత్ మాత్రం అదానీతో ఒప్పందం చేసుకుంటున్నారని, ఈ ఇద్దరు కాంగ్రెస్ నేతల్లో ఎవరిని నమ్మాలని పల్లా రాజేశ్వర్ రెడ్డి నిలదీశారు.

ఓఆర్ఆర్ లీజు బేస్ ప్రైస్ రూ.7300 కోట్లు!

(మొదటి పేజీ తరువాయి)

అప్పగించడంపై నిరుడు ఏప్రిల్ 28న 'ఆంధ్రజ్యోతి' ప్రధాన సంచికలో.. 'రాసిచ్చేశారు' అనే శీర్షికతో ప్రచురించిన కథనం రాష్ట్ర రాజకీయాల్లో దుమారం సృష్టించింది. తాము అధికారంలోకి వచ్చాక దీనిపై విచారణ జరిపిస్తామని టీపీసీసీ చీఫ్‌గా రేవంత్ రెడ్డి అప్పట్లో ప్రకటించారు. సీఎం కాగానే దీనిపై హెచ్ఎండీఏ అధికారుల నుంచి పూర్తిస్థాయి నివేదిక కోరారు. టెండర్లు ఆహ్వానించినప్పుడు బేస్‌ప్రైస్‌ను ప్రభుత్వం ప్రకటించక పోయినప్పటికీ.. టెండర్ వేసిన నాలుగు సంస్థల్లో ఐఆర్‌బీ సంస్థ రూ.7272 కోట్లు, దినేష్‌చంద్ర ఆర్ అగర్వాల్ ఇన్‌ఫ్రా రూ.7007 కోట్లు, గవర్ కన్‌స్ట్రక్షన్ రూ.6767 కోట్లు, ప్రస్తుతం టోల్ వసూలు చేస్తున్న ఈగల్ ఇన్‌ఫ్రా రూ.5643 కోట్ల మేర బిడ్‌లను కోట్ చేశాయి. అత్యధికంగా కోట్ చేసిన ఐఆర్‌బీ సంస్థను.. 'మరింత అధికంగా చెల్లిస్తారా?' అని ప్రభుత్వ వర్గాలు కోరగా రూ.7380 కోట్లు చెల్లించేందుకు ఆ సంస్థ ముందుకొచ్చినట్లు అధికారులు ప్రకటించారు. ఓఆర్ఆర్‌పై ఏటా పెరిగే వాహనాలు, 3 నుంచి 4 శాతం మేర పెరిగే టోల్ చార్జీలతో ఏడాదికి కనీసం ఐదు శాతం ఆదాయం పెరిగినా సర్కారుకు భారీగా ఆదాయం పెరుగుతుంది. అయినా.. 30 ఏళ్ల లీజుకు బేస్‌ప్రైస్‌ను రూ.7300 కోట్లుగా నిర్ణయించడంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కాగా.. ఓఆర్ఆర్ టీవోటీ ఫైనాన్షియల్ బిడ్‌ల ఇనిషియల్ ఎస్టిమేటెడ్ కన్సెషన్ వాల్యూను (ఐఈసీవీ) నిర్ధారించడానికి అప్పట్లో ఏర్పాటు చేసిన ఐఏఎస్ అధికారుల కమిటీయే రూ.7380 కోట్ల లీజు చెల్లించడానికి ఐఆర్‌బీ సంస్థను ఒప్పించినట్లు తెలిసింది. ఈ మేరకు.. గత ఏడాది ఆగస్టు 12 అర్ధరాత్రి నుంచి ఓఆర్ఆర్ ప్రైవేటు సంస్థ లీజులోకి వెళ్లగా, 11వ తేదీనే ప్రభుత్వానికి రూ.7380 కోట్ల చెక్కు అందింది. దాన్ని హెచ్ఎండీఏ ఖాతాలో 12న జమ చేయగా, మరుసటి రోజే రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆ సొమ్మును రాష్ట్ర ఖజానాకు మళ్లించారు. ఆ మొత్తాన్ని హైదరాబాద్ మహా నగర అభివృద్ధికి, మౌలిక సదుపాయాల కల్పనకు వాడతామని.. అప్పటి సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ ప్రకటించారు. కానీ, ఆ సొమ్మును రైతు రుణమాఫీకి వినియోగించినట్లు సమాచారం.

రహదారులు రక్తసిక్తం!

» రోడ్డు ప్రమాదాల్లో 11 మంది దుర్మరణం

కొత్తకోట, సదాశివపేట, పటాన్ చెరు, బోయినపల్లి, మార్చి 4: రాష్ట్రంలో రహదారులు రక్తసిక్తమయ్యాయి! వేర్వేరు జిల్లాల్లో జరిగిన రోడ్డు ప్రమాదాల్లో 11 మంది దుర్మరణం చెందారు. నిశ్చితార్థానికి వెళ్తున్న కుటుంబసభ్యుల కారు అదుపుతప్పి చెట్టును ఢీకొనడంతో అందులోని వారిలో ఐదుగురు దుర్మరణం చెందారు. మరో ఐదుగురు తీవ్ర గాయాలపాలయ్యారు. ఈ ఘటన సోమవారం వనపర్తి జిల్లా కొత్తకోట మండలంలో చోటుచేసుకుంది. కర్ణాటక రాష్ట్రంలోని బళ్లారి పట్టణం బసవన్నకుంటకు చెందిన సలీమాబీ మనవడు అలీకి హైదరాబాద్‌లోని ఓ కుటుంబంతో పెళ్లి సంబంధం ఖాయమైంది. సోమవారం హైదరాబాద్‌లో నిశ్చితార్థం ఉన్నందున సలీమా బీ కుటుంబసభ్యులతో కలిసి ఆదివారం రాత్రి ఎర్టిగా కారులో బళ్లారి నుంచి బయలుదేరారు. అలీ డ్రైవింగ్ చేస్తున్నాడు. సోమవారం తెల్లవారుజామున 3 గంటల ప్రాంతంలో కొత్తకోట సమీపంలోని బైపాస్ రోడ్డులో వారి కారు జాతీయ రహదారి పక్కనున్న చెట్టును ఢీకొంది. కారు ముందుభాగం నుజ్జునుజ్జయింది. దీంతో ఘటనా స్థలంలోనే అబ్దుల్ రెహమాన్ (39), రుమానా (2), సలీమా బీ (95), రోషిణి (4), హసిఫా రిఫాత్ (7 నెలలు) మృతి చెందారు. అలీ, షఫీ, హసన్, ఖదీర్, అబీబ్‌లకు తీవ్రగాయాలయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటిన ప్రమాద స్థలానికి చేరుకొని క్షతగాత్రులను చికిత్స నిమిత్తం జిల్లా ఆస్పత్రికి తరలించారు. తర్వాత షఫీ, హసన్, ఖదీర్, అబీబ్‌లను మెరుగైన వైద్యం కోసం కర్నూల్ ఆస్పత్రికి తరలించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం జిల్లా ఆస్పత్రికి తరలించినట్లు ఎస్సై మంజునాథ్‌రెడ్డి తెలిపారు. అతివేగం, నిద్రమత్తు ప్రమాదానికి కారణంగా తెలుస్తోందన్నారు. ఈ ప్రమాదంలో చిన్నదెబ్బ కూడా తగలకుండా సమీరా (8) బయటపడింది.

ఇదిలా ఉండగా.. బంధువు అంత్యక్రియలకు వెళ్తుండగా జరిగిన రోడ్డు ప్రమాదంలో దంపతులిద్దరూ దుర్మరణంపాలైన ఘటన కామారెడ్డి జిల్లాలో సోమవారం చోటుచేసుకుంది. సదాశివనగర్‌కు చెందిన దంపతులు ఏనుగు జనార్దన్ రెడ్డి(49), ఏనుగు ప్రతిభ (42) మండలంలోని పద్మాజీవాడి గ్రామంలో తమ బంధువు మృతి చెందడంతో అంత్యక్రియలకు స్కూటీపై బయలుదేరారు. పద్మాజీవాడి వద్ద గుర్తుతెలియని వాహనం వెనుక నుంచి అతివేగంగా ఢీకొట్టడంతో స్కూటీపై నుంచి వారిద్దరూ కింద పడ్డారు. ప్రతిభపై నుంచి వాహనం వెళ్లడంతో ఆమె శరీరం నుజ్జునుజ్జయి అక్కడికక్కడే మృతి చెందింది. జనార్దన్ కాలుపై నుంచి కూడా వాహనం వెళ్లడంతో కాలు తెగి రోడ్డుకే అతుక్కుపోయింది. అతన్ని వెంటనే హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చేర్పించిన కొద్దిసేపటికే మృతి చెందాడు. కాగా సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఐనోల్ గ్రామ శివారులో జరిగిన రోడ్డు ప్రమాదంలో బిహార్‌కు చెందిన సూరజ్(34), ఉత్తరప్రదేశ్‌కు చెందిన ధర్మేందర్(30) అనే భవన నిర్మాణ కార్మికులు మృతి చెందారు. ఆదివారం రాత్రి పల్సర్ బైక్‌పై పటాన్‌చెరు నుంచి ఐనోల్ మీదుగా కంజర్ల గ్రామం వైపు వెళ్తుండగా గుర్తు తెలియని కారు ఢీకొట్టిన ఘటనలో ఇద్దరు అక్కడికక్కడే మృతిచెందారు. ఇదిలా ఉండగా..రోడ్డు పక్కన పార్క్ చేసివున్న బొలేరో వాహనాన్ని షేక్ మహ్మద్ హుస్సేన్ (14) అనే విద్యార్థి నడుపుతున్న ద్విచక్రవాహనం ఢీకొట్టింది. శనివారం జరిగిన ఘటనలో అతను చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందగా వెనుక కూర్చున్న మరో విద్యార్థికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన సికింద్రాబాద్‌లోని బోయినపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది.



వనపర్తి జిల్లా ప్రమాదంలో నుజ్జునుజ్జయిన కారు

ఔటర్‌పై కారు ఢీకొని.. ఆర్మీ జవాన్ దుర్మరణం

నార్సింగ్, మార్చి 4 (ఆంధ్రజ్యోతి): ఔటర్ రింగ్ రోడ్డు దాటుతుండగా గచ్చిబౌలి నుంచి ఎయిర్ పోర్టు వైపు వెళుతున్న గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో ఆర్మీ జవాను మృతిచెందాడు. నార్సింగ్ వద్ద సోమవారం ఈ ఘటన జరిగింది. ప్రమాదం అనంతరం వాహనం ఆగకుండా వెళ్లిపోయింది. మృతుడు గోల్కొండ ఆర్టిలరీ సెంటర్‌లో ఆర్మీ జవాన్‌గా విధులు నిర్వహిస్తున్నారని, అయన పేరు కులాన్ అని నిర్ధారించారు. మృతదేహాన్ని ఉస్మానియా మార్చురీకి తరలించారు. అయితే కులాన్‌ను ఓ రెడీ మిక్సర్ వాహనం ఢీకొట్టినట్లు సమాచారం. ఘటన తర్వాత కులాన్ మృతదేహం చాలా సేపటి దాకా అక్కడే ఉందని, వాహనదారుల్లో ఎవ్వరూ పట్టించుకోలేదని ఓ పోలీసు అధికారి వెల్లడించారు. మరి.. కులాన్ ఔటర్ రింగ్ రోడ్డువైపుకు ఎందుకు ఎక్కాడు? ఎక్కడికి వెళుతున్నాడు? అనే వివరాలపై పోలీసులు ఆరా తీస్తున్నారు. పాదచారులకు ఔటర్ రింగ్ రోడ్డుపైకి ప్రవేశం ఉండదు. కొంతమంది ఎయిర్ పోర్టుకు గానీ, గచ్చిబౌలికి గానీ వెళ్లాలన్నా ఔటర్ రింగ్‌రోడ్డుపైకి ఎక్కి షేరింగ్ ట్యాక్సీలను ఆపి ఎక్కడం లేదా లిఫ్ట్ అడిగి ఎక్కడం చేస్తుంటారు. ఆ రకంగా ఇతను ఎక్కడకైనా వెళ్లేందుకు వచ్చాడా? అన్న కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

కాళేశ్వరం అక్రమాలపై న్యాయవిచారణ

» కమిషన్ ఆఫ్ ఎంక్వైరీ యాక్ట్ సెక్షన్ 3(1) ప్రకారం ఆదేశిస్తాం

» సుప్రీంకోర్టు లేదా హైకోర్టు మాజీ న్యాయమూర్తితో ఎంక్వైరీ

» మా విజ్ఞప్తి మేరకు ఆరుగురు సభ్యులతో ఎన్‌డీఎస్‌ఏ కమిటీ

» హైకోర్టుకు లిఖితపూర్వకంగా నివేదించిన రాష్ట్ర ప్రభుత్వం

» కాంగ్రెస్ నేత నిరంజన్ పిటిషన్ నాలుగు నెలలకు వాయిదా

హైదరాబాద్, మార్చి 4 (ఆంధ్రజ్యోతి): కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో అక్రమాలపై న్యాయవిచారణ జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర ప్రభుత్వం హైకోర్టుకు లిఖిత పూర్వకంగా తెలిపింది. కమిషన్ ఆఫ్ ఎంక్వైరీ యాక్ట్-1952 సెక్షన్ 3 (1) అధికారాలను ఉపయోగించుకుని విచారణకు ఆదేశిస్తామని నివేదించింది. కాళేశ్వరం అక్రమాలపై సీబీఐ విచారణ చేపట్టాలని కోరుతూ కాంగ్రెస్ నేత జి.నిరంజన్ దాఖలు చేసిన పిటిషన్‌పై చీఫ్ జస్టిస్ అలోక్ అరాధే, జస్టిస్ జూకంటి అనిల్‌కుమార్ ధర్మాసనం సోమవారం మరోమారు విచారణ చేపట్టింది. దీనిపై ఏ నిర్ణయం తీసుకున్నారో తెలియజేయాలన్న హైకోర్టు గత ఆదేశాల మేరకు.. అడ్వొకేట్ జనరల్ ఏ.సుదర్శన్ రెడ్డి ప్రభుత్వ వాదనను ధర్మాసనానికి తెలియజేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి పలు అక్రమాలు జరిగినట్లు ప్రభుత్వం దృష్టికి వచ్చిందని ఆయన తెలిపారు. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ (ఎన్‌డీఎస్‌ఏ) నిరుడు అక్టోబర్ 24, 25 తేదీల్లో ప్రాజెక్టును సందర్శించి.. ప్రాథమిక విచారణ చేపట్టిందని.. మేడిగడ్డ పిల్లర్ల కుంగుబాటుకు కారణాలు వివరిస్తూ గత నవంబర్ 1న ప్రభుత్వానికి లేఖ రాసిందని తెలిపారు. దీనిపై పూర్తిస్థాయి దర్యాప్తు అవసరమని అథారిటీ తన లేఖలో సూచించిందని ఏజీ పేర్కొన్నారు. "డ్యామ్ సేఫ్టీ అథారిటీ లేఖ నేపథ్యంలోనే రాష్ట్ర ప్రభుత్వం విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ దర్యాప్తునకు ఆదేశించింది. విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం ప్రాథమిక దర్యాప్తును పూర్తిచేసి రాష్ట్ర ప్రభుత్వానికి నివేదికను సమర్పించింది. సదరు ప్రాథమిక నివేదిక ఆధారంగా ప్రభుత్వం పలుచర్యలు తీసుకుంది. ఈఎన్సీ (ఐ) రామగుండం ఎన్.వెంకటేశ్వర్లు సర్వీసును టెర్మినేట్ చేశాం. దాంతోపాటు ఈఎన్సీ (జనరల్)ని రాజీనామా చేయాల్సిందిగా కోరాం. విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ తుది నివేదిక వచ్చిన తర్వాత బాధ్యులైన అధికారులపై పూర్తిస్థాయిలో చర్యలు తీసుకుంటాం." అని వివరించారు. అలాగే.. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బరాజ్‌లను పూర్తిస్థాయిలో తనిఖీ చేయాలంటూ ఫిబ్రవరి 13న రాష్ట్ర ప్రభుత్వం ఎన్‌డీఎస్‌ఏకి లేఖ రాసిందని.. ఈమేరకు ఆరుగురు సభ్యులతో ఎన్‌డీఎస్‌ఏ ఒక కమిటీని ఏర్పాటు చేస్తూ మార్చి 1న ఆదేశాలిచ్చిందని వెల్లడించారు. బరాజ్‌ల దుస్థితికి కారణాలు.. పునరుద్ధరణకు తీసుకోవాల్సిన చర్యలను కమిటీ సిఫారసు చేయనుందని చెప్పారు. ప్రభుత్వ వాదనలు నమోదు చేసుకున్న ధర్మాసనం.. ఈ అంశంపై రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న చర్యల నేపథ్యంలో విచారణను నాలుగు నెలలకు వాయిదా వేస్తున్నట్లు ప్రకటించింది.



దేవి 70 - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్ 11.15,2.30,6.00,9.30
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND



శాంతి 70ఎంఎం - నారాయణగూడ 11.00,6.00

DM UNIVERSAL STUDIOS THRO 9030161717



సప్తగిరి 70 - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్ 11.00,2.00,6.00,9.00
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

వివాహిత ఆత్మహత్య

కాల్వశ్రీరాంపూర్, మార్చి 4: పురుగుల మందు తాగి ఓ వివాహిత ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని తారుపెల్లిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..గ్రామానికి చెందిన భాగ్య(45) కొన్ని సంవత్సరాలుగా అనారోగ్యంతో బాధపడుతోంది. మందులు వాడినా రోగం నయంకాకపోవడంతో మనోవేదనతో ఆదివారం రాత్రి పురుగుల మందు తాగింది. కుటుంబసభ్యులు భాగ్యను ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందింది. కేసు దర్యాప్తు చేస్తున్న ట్లు ఎస్ఐ ఓంకార్ తెలిపారు.

ఉరివేసుకుని వృద్ధుడు..

యైటింక్లయిన్‌కాలనీ, మార్చి 4: అల్లూరు గ్రామానికి చెందిన రిటైర్డ్ సింగరేణి కార్మికుడు బాదె నర్సయ్య(78) సోమవారం ఇంట్లో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఉద్యోగం చేస్తున్న సమయంలో గనిలో జరిగిన ప్రమాదం కారణంగా నర్సయ్య తలకు దెబ్బ తగలడంతో నరాల సంబంధిత సమస్యతో బాధపడుతున్నాడు. తరచూ బ్రెయిన్ స్ట్రోక్ వస్తోంది. నర్సయ్య భార్య 11 ఏళ్ల క్రితం మరణించింది. ఒంటరితనంతో జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్యకు పాల్పడినట్టు కుటుంబసభ్యులు పేర్కొన్నారు. నర్సయ్య కుమారుడు దుర్గయ్య ఇచ్చిన ఫిర్యాదుతో కేసుదర్యాప్తు చేస్తున్నట్టు గోదావరిఖని టూటౌన్ ఏఎస్సై భాస్కర్ తెలిపారు.

రేషన్ బియ్యం పట్టివేత

కోల్‌సిటి, మార్చి 4: గోదావరిఖని కళ్యాణ్‌నగర్‌లో ఆదివారం రాత్రి రామగుండం టాస్క్‌ఫోర్స్ పోలీసులు అక్రమంగా తరలిస్తున్న 25క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని పట్టుకున్నారు. మంచిర్యాలకు చెందిన చింతల రాజేష్, చిప్పకుర్తి ప్రవీణ్‌ను అరెస్టు చేసి బియ్యం తరలిస్తున్న ట్రాలీ (ఏపీ15టీఏ 1957)ను స్వాధీనం చేసుకున్నారు. టాస్క్‌ఫోర్స్ సిబ్బంది శ్రీనివాస్, ప్రకాష్, అఖిలోద్దీన్, మల్లేష్ ఉన్నారు.

చివరి ఆయకట్టుకు సాగునీరు అందించాలి

- వేసవిలో తాగునీటి సమస్య లేకుండా చర్యలు - జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో జడ్పీ చైర్మన్ పుట్ట మధు

జ్యోతినగర్, మార్చి 4: జిల్లాలో చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించాలని, ఒక్క ఎకరం పంటకు కూడా నష్టం లేకుండా చూడాలని జడ్పీ చైర్మన్ పుట్ట మధు పేర్కొన్నారు. సోమవారం ఎన్టీపీసీ ఈడీసీ మిలీనియం హాలులో జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం పుట్ట మధు అధ్యక్షతన జరిగింది. వ్యవసాయం, సాగునీరు, మిషన్ భగీరథ, మైనింగ్, సంక్షేమం, పశుసంవర్ధక శాఖలపై ప్రధానంగా చర్చించారు. ఈ సందర్భంగా పుట్ట మధు మాట్లాడుతూ ఎస్సారెస్పీ డీ-83,86 కాలువ కింద టెయిల్ ఎండ్ వరకు సాగునీరు అందించేలా అధికారులు కృషిచేయాలని, ఈ విషయంలో నివేదికలు తయారు చేసి ప్రభుత్వానికి పంపించాలన్నారు. ఈ సారి సాగునీటి విషయంలో రైతులు ఆందోళనలో ఉన్నారని, ఎట్టి పరిస్థితుల్లోనూ పంట ఎండిపోకుండా చూడాలన్నారు. ప్రజల సంక్షేమం కోసం నూతనంగా కొలువుదీరిన ప్రభుత్వం ప్రారంభించే ప్రతీ పథకం అర్హులైన ప్రతీఒక్కరికి అందేలా అధికారులు చొరవ చూపాలని సూచించారు. ప్రభుత్వం నూతనంగా ప్రారంభించిన 500 రూపాయలకే గ్యాస్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకాలు ప్రతీఅర్హుడికి అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. రానున్న వేసవి కాలంలో తాగునీటి సమస్య ఎదురు కాకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. గొర్రెల పంపిణీ పథకం కింద ప్రభుత్వం నుంచి తదుపరి ఆదేశాలు వచ్చే వరకు ఇప్పటికే గొర్రెల యూనిట్ల కోసం డబ్బులు చెల్లించిన వారికి తిరిగి డబ్బు ఇచ్చే ప్రక్రియ వేగవంతం చేయాలని జడ్పీ చైర్మన్ కోరారు. గ్రామ పంచాయతీల్లో ఉపాధిహామీ పనులు నిబంధనల మేరకు కట్టుదిట్టంగా నిర్వహించాలన్నారు. జిల్లాలో ఉన్న ఇసుక డంపుల నుంచి లారీల ద్వారా ఇసుక అక్రమ రవాణాను అడ్డుకోవాలన్నారు. గ్రామాల్లో జరిగే అభివృద్ధి పనులకు, ప్రజల ఇంటి నిర్మాణాలకు మాత్రమే ట్రాక్టర్ల ద్వారా ఇసుక రవాణాకు అవకాశ మివ్వాలని సూచించారు. ఇసుక అక్రమ రవాణాను నియంత్రించాలని, ఇసుక డంపుల వద్ద సీసీ కెమెరాలను పరిశీలించి అక్రమ ఇసుక తరలింపుదారులను గుర్తించి వారిపై చర్యలు తీసుకోవాలన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఓదెల జడ్పీటీసీ గంట రాములు

● మిషన్ భగీరథ అక్రమాలపై విచారణ జరపాలి

- గంట రాములు, ఓదెల జడ్పీటీసీ

సమావేశంలో పాల్గొన్న ఓదెల జడ్పీటీసీ గంట రాములు పలు అంశాలను లేవనెత్తారు. జిల్లాలో నూతనంగా అంగన్‌వాడీ, మినీ అంగన్‌వాడీ కేంద్రాల ను ఏర్పాటు చేయాలని, ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లను నియమించాలన్నారు. మిషన్ భగీరథ ఇంటి నిర్మాణాలు, బిల్లుల చెల్లింపులో అక్రమాలు జరిగాయని, ఈ విషయంలో విజిలెన్స్ విచారణ చేపట్టాని రాములు డిమాండ్ చేశారు. అయితే 300 అంగన్‌వాడీ కేంద్రాల కోసం అనుమతుల కోసం కేంద్రప్రభుత్వానికి నివేదిక పంపించామని అధికారులు తెలిపారు. సమావేశంలో జడ్పీ సీఈవో కె నరేందర్, జడ్పీటీసీలు, ఎంపీపీలు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మహిళలు ఆర్థికంగా స్వయం సమృద్ధి సాధించాలి

- కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



కుట్టుమిషన్లను ప్రారంభిస్తున్న కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

పెద్దపల్లి, మార్చి 4 (ఆంధ్రజ్యోతి): సీఎస్ఆర్ కింద ఇస్తున్న కుట్టు మిషన్లను సద్వినియోగం చేసుకుని మహిళలు ఆర్థికంగా స్వయం సమృద్ధి సాధించాలని, కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పిలుపునిచ్చారు. సోమవారం ఆయన కలెక్టరేట్‌లో యూనియన్ బ్యాంక్ సీఎస్ఆర్ నిధులతో ఇస్తున్న కుట్టు మిషన్లను మహిళా సంఘాలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా స్వయం సమృద్ధి సాధించేందుకు ఉపయోగపడే విధంగా హైస్పీడ్ కుట్టు మిషన్లను అందిస్తున్నామని, దీని ద్వారా రోజు మరింత వేగంతో పని చేసి ఎక్కువ బట్టలు కుట్టవచ్చని కలెక్టర్ తెలిపారు. మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు సహకారం అందించేందుకు ముందుకు వచ్చిన యూనియన్ బ్యాంక్ ప్రతినిధులను కలెక్టర్ అభినందించారు. కుట్టుమిషన్ల ద్వారా ఒక మహిళ ఆర్థిక స్థితిగతులు మారడంతో పాటు వారి కుటుంబంలో, వారి ఇంట్లో పిల్లల జీవితాల్లో సైతం మంచి మార్పులు వస్తాయని కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు. యువతకు అవసరమైన నైపుణ్య శిక్షణ ఇచ్చేందుకు త్వరలో టాస్క్ సెంటర్‌ను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ప్రతి మండలంలో కుట్టుమిషన్ల శిక్షణ పొందిన మహిళలకే జిల్లాలోని పాఠశాలలో చదివే విద్యార్థుల యూనిఫారం కుట్టే ఆర్డర్ అందిస్తామని అన్నారు. మహిళా ఆర్థిక సాధికారత దిశగా ఈరోజు మొదటి అడుగు వేసామని, దీనిని సద్వినియోగం చేసుకుంటూ మహిళలు జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని కలెక్టర్ ఆకాంక్షించారు. అనంతరం ఆర్‌బీఐ ద్వారా జిల్లాలో ఆర్థిక అక్షరాస్యతపై నిర్వహించిన క్విజ్ పోటీల్లో విజేతలుగా నిలిచిన జడ్పీహెచ్ఎస్ పెద్దపల్లి విద్యార్థి తాజ్ బేగ్, జడ్పీహెచ్ఎస్ ధర్మారం విద్యార్థిని జి సాత్విక, జడ్పీహెచ్ఎస్ రాగినేడు విద్యార్థిని కె నందినిలను కలెక్టర్ అభినందిస్తూ రెండువేల రూపాయల చెక్కులను అందించారు. కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ డీజీఎం అపర్ణారెడ్డి, ఎల్‌డీఎం వెంకటేష్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి రవీందర్, జిల్లా బీసీ అభివృద్ధి అధికారి రంగారెడ్డి, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు, సభ్యులు పాల్గొన్నారు.

మన ఊరు మన బడి పనుల బిల్లులు చెల్లించండి

- ప్రజావాణిలో మాజీ సర్పంచ్ దరఖాస్తు



దరఖాస్తులను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ అరుణశ్రీ

పెద్దపల్లి, మార్చి 4 (ఆంధ్రజ్యోతి): మన ఊరు.. మన బడి కార్యక్రమంలో చేపట్టిన పనులకు సంబంధించి త్వరగా ఎంబీ రికార్డులు చేసి బిల్లులను విడుదల చేయాలని ఎలిగేడు మండలం ధూళికట్ట మాజీ సర్పంచ్ జి కావేరి కలెక్టర్‌ను కోరారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు జె అరుణశ్రీ, జీవీ శ్యామ్ ప్రసాద్ లాల్ ప్రజలు ఇచ్చిన అర్జీలను స్వీకరించారు. ధూళికట్ట గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ ఇచ్చిన దరఖాస్తుపై స్పందించిన అదనపు కలెక్టర్ అరుణశ్రీ జిల్లా విద్యాశాఖ అధికారికి, నీటిపారుదల శాఖకు రాస్తూ వెంటనే ఎంబి రికార్డుల్లో నమోదు చేసి బిల్లులు రూపొందించాలని అదనపు కలెక్టర్ సూచించారు. రామగిరి మండలం చందనాపూర్ గ్రామపంచాయతీకి చెందిన కె ఓదేలు సింగరేణి కంపెనీ చందనాపూర్‌లోని ఎస్సీ కాలనీని ఆర్అండ్ఆర్ ప్యాకేజీ లిస్టులో తనకు జరిగిన అన్యాయాన్ని సరిదిద్ది నష్టపరిహారాన్ని ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకున్నాడు. మంథని రెవెన్యూ డివిజన్ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.

గోదావరిఖని బస్టాండ్ వద్ద శానిటేషన్ స్పెషల్ డ్రైవ్

కోల్‌సిటీ, మార్చి 4: గోదావరిఖని బస్టాండ్ నుంచి మున్సిపల్ జంక్షన్ వరకు సోమవారం శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ చేపట్టారు. రోడ్ల మీద ఉన్న చెత్తను, రాళ్లను జేసీబీతో తొలగించారు. బస్టాండ్ సమీపంలోని హోటళ్లు, షాపుల నిర్వాహకులు తప్పనిసరిగా చెత్తను మున్సిపల్ వాహనాలకు ఇవ్వాలంటూ కరపత్రాలు పంపిణీ చేశారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, రోడ్లపై ఎట్టి పరిస్థితుల్లో వ్యర్థాలను వేయరాదని, వేస్తే జరిమానా విధిస్తామని హెచ్చరించారు.

జూనియర్ అసిస్టెంట్‌లకు శిక్షణా తరగతులు

యైటింక్లయిన్‌కాలనీ, మార్చి 4: ఆర్జీ-2లోని ఎంవీటీసీలో కొత్తగా విధుల్లో చేరిన జూనియర్ అసిస్టెంట్‌లకు శిక్షణా తరగతులు ప్రారంభమయ్యాయి. అఫీషియేటింగ్ జీఎం శ్రీనివాసరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై శిక్షణా తరగతులను ప్రారంభించారు. రామగుండం రీజియన్‌లోని నాలుగు ఏరియాలతో పాటు భూపాలపల్లి ఏరియాకు చెందిన 22 మంది జూనియర్ అసిస్టెంట్ అభ్యర్థులకు ఐదు రోజుల పాటు శిక్షణ తరగతులు జరగనున్నాయి. సింగరేణిలో ఉన్న పర్సనల్, ఫైనాన్స్, ఎస్ఏపీ మొదలైన అన్ని విభాగాలపై అవగాహన కల్పించేందుకు అనుభవజ్ఞులైన సిబ్బందితో శిక్షణ ఇప్పించనున్నట్టు శ్రీనివాసరెడ్డి తెలిపారు. కొత్తగా విధుల్లో చేరిన జూనియర్ అసిస్టెంట్లు సంస్థలోని వివిధ విభాగాలపై అవగాహన పెంపొందించుకోవాలని, మెరుగైన పనితీరుతో సింగరేణి అభివృద్ధికి పాటుపడాలని ఆయన సూచించారు. డీజీఎం (ఐఈ) మురళీకృష్ణ, డీజీఎం పర్సనల్ అనిల్‌కుమార్, ఎంవీటీసీ మేనేజర్ రంగారెడ్డి పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం..

ఎలిగేడు: మండలంలోని శివపల్లి ఎమ్మెల్యే నివాసంలో మంగళవారం ఓదెల మండలం ఉప్పరపల్లి గ్రామానికి చెందిన శివగట్టు మల్లికార్జునస్వామి మహాశివరాత్రి ఉత్సవాల జాతర పోస్టర్‌ను పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు ఆవిష్కరించారు.

కోల్‌సిటీ: బీఆర్ఎస్ పార్టీకి రామగుండం నగరపాలక కో ఆప్షన్ సభ్యురాలు తానిపర్తి విజయలక్ష్మి, ఆమె భర్త తానిపర్తి గోపాల్‌రావులు సోమవారం పార్టీకి రాజీనామా చేసినట్టు ప్రకటించారు. వ్యక్తిగత కారణాలతో తాము పార్టీకి రాజీనామా చేశామని తెలిపారు.

కోల్‌సిటీటౌన్: లయన్స్ క్లబ్ ఆఫ్ రామగుండం(మగువ) ఆధ్వర్యంలో సోమవారం గోదావరిఖనిలోని రాజస్థాన్ భవన్‌లో ముందస్తు అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా సాహితీవేత్త, రచయిత్రి అనూశ్రీని, యూట్యూబ్ నటి కీసుపిట్ట స్వప్నను ఘనంగా సన్మానించారు. సింగరేణి సేవా సమితి అధ్యక్షురాలు చింతల లక్ష్మీశ్రీనివాస్, కళావతి, డాక్టర్ కేటీ లక్ష్మీవాణి, డాక్టర్ వనజ, సోమారపు లావణ్య పాల్గొన్నారు.

- జపాన్ షూటోరియో కరాటే స్కూల్, తెలంగాణ స్టేట్ చీఫ్ అండ్ బెల్ట్ ఎగ్జామినర్ కరాటే శ్రీనివాస్ ఆధ్వర్యంలో సోమవారం గోదావరిఖనిలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో కరాటే బెల్టుల ప్రధానోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జపాన్ షూటోరియో కరాటే స్కూల్ స్టేట్ ప్రెసిడెంట్ తగరపు శంకర్ హాజరై మాట్లాడారు. ఆర్ఎఫ్‌సీఎల్ అధికారి విఠల్‌కుమార్, నాయకులు పాల్గొన్నారు.

సుల్తానాబాద్: సైన్స్‌ఫేయిర్‌లను నిర్వహించడం ద్వారా విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీయవచ్చని సెయింట్ మేరీ స్కూల్ కరస్పాండెంట్ ఫాదర్ తుమ్మ జోసెఫ్ అశోక్ అన్నారు. సోమవారం స్కూల్‌లో సైన్స్‌ఫేయిర్ నిర్వహించారు.

పెద్దపల్లి రూరల్: జాంబవ చక్రవర్తి చరిత్ర భావి తరాలకు అందిద్దామని ఆల్ ఇండియా ఎస్సీ, ఎస్టీ రైల్వే ఎంప్లాయిస్ రామగుండం బ్రాంచ్ కార్యదర్శి దొమ్మటి సది తెలిపారు. పెద్దపల్లి మండలం రాఘవపూర్‌లో మాదిగ శక్తి ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న జాంబవ చక్రవర్తి విగ్రహ స్థలాన్ని సోమవారం ఆయన సందర్శించారు.

ఓదెల: మండల కేంద్రానికి చెందిన రామినేని మల్లమ్మ సోమవారం అనారోగ్యంతో మృతి చెందగా, కుటుంబ సభ్యులు మృతురాలి నేత్రాలను దానం చేయడంతో ఇద్దరు అంధత్వం నుంచి విముక్తి పొందారు. ఈ మేరకు సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి మేర్గు భీష్మాచారి ఆధ్వర్యంలో గోదావరిఖనిలోని ఎల్.వి.పి ఐ బ్యాంక్ టెక్నీషియన్ లక్ష్మణ్ మృతురాలి నుంచి నేత్రాలను సేకరించగా, కుటుంబ సభ్యులు నేత్రాల బాక్సును సిబ్బందికి అందజేశారు.

ముత్తారం: మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఈజీఎస్ సిబ్బందికి ఎంపీడీవో లలిత సమీక్ష సమావేశం సోమవారం ఏర్పాటు చేశారు. ఈజీఎస్ పనులపై ప్రజాభిప్రాయ సేకరణ చేయాలని పనుల జాబితాను గ్రామాల్లో పొందుపరచాలని సూచించారు.

రామగిరి: సింగరేణి సంస్థ ఆర్జీ-3, డివిజన్ పరిధిలోని సెంటినరీకాలనీ సిఎస్‌సిఓఏ క్లబ్‌లో సోమవారం అంతర్జాతీయ మహిళ దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళలకు ఆటల పోటీలను నిర్వహించారు. లేడిస్ క్లబ్ అధ్యక్షురాలు అలివేణి, విజయలక్ష్మి పాల్గొన్నారు.

- రామగిరి మండలంలోని కల్వచర్ల ప్రభుత్వ పాఠశాలలో సోమవారం విద్యా వైజ్ఞానిక ప్రదర్శన చేపట్టారు. విద్యార్థులు ప్రదర్శనకు ఉంచిన 40 నమూనాలను హైస్కూల్ ఇంచార్జి వనజాదేవి ప్రారంభించారు.

- రామగిరి మండలంలోని బేగంపేట్ గ్రామంలోని బాపూరావుపల్లెలో సీసీ రోడ్డు పనులనుఎంపీపీ ఆరెల్లిదేవక్క ప్రారంభించారు.

కళ్యాణ్‌నగర్: రామగుండం నియోజకవర్గంలో 2023లో డబుల్ బెడ్‌రూమ్ లబ్ధిదారులకు వెంటనే ఇళ్లు అప్పగించాలని సీపీఐ నగర కార్యదర్శి కే కనకరాజు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. 2016లో 160కుటుంబాలను ఎంపిక చేసి వారికి ఇవ్వకుండా తిరిగి 2023లో 660మంది లబ్ధిదారులకు డ్రా ద్వారా ఎంపిక చేశారని, వారందరికి ఇప్పటి వరకు ఇండ్లు అప్పగించలేదని, ఇప్పటికైనా వారికి ఇళ్లు అప్పగించాలని డిమాండ్ చేశారు.

ఫ్యాషన్‌డిజైన్‌తో మహిళల ఆర్థికాభివృద్ధి

జూలపల్లి, మార్చి 4: అడ్వాన్స్ ఫ్యాషన్‌డిజైన్ శిక్షణతో మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించేందుకు ఎంతగానో దోహదపడుతుందని నాబార్డు ఏజీఎం జయప్రకాష్ అన్నారు. మండల కేంద్రంలో సోమవారం నాబార్డు సహకారంతో స్పందన సేవా సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఫ్యాషన్‌డిజైన్ శిక్షణకేంద్రాన్ని నాబార్డు ఏజీఎం జయప్రకాష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలు ప్రభుత్వం ద్వారా అందించే స్వయం ఉపాధి శిక్షణ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికాభివృద్ధిని సాధించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో పద్మజా, యూనియన్, టీజీబీ బ్యాంకు మేనేజర్‌లు సురేష్, నర్సింగారావు పాల్గొన్నారు.

ప్రమాదకర వ్యర్థాలు తరలింపు

కోల్‌సిటీ, మార్చి 4: ఆర్ఎఫ్‌సీఎల్ ఎఫ్లులెంట్ ట్రీట్‌మెంట్ ప్లాంట్‌లో ఉత్పత్తి అయిన ప్రమాదకరమైన వ్యర్థాలను నిర్వీర్యం చేసేందుకు దుండిల్‌లోని ప్రమాదకరమైన వ్యర్థాల మేనేజ్‌మెంట్ ప్రాజెక్టు హెచ్‌డబ్ల్యూఎంపీకి తరలించారు. 7.3 టన్నుల వ్యర్థాలను ఈ నెల 1న దుండిగల్‌లోని ప్రాజెక్టుకు తరలించినట్టు ఆర్ఎఫ్‌సీఎల్ యాజమాన్యం పేర్కొన్నది. కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి, రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి గైడ్‌లైన్స్ ప్రకారం పర్యావరణ రక్షణకు గాను ఈ చర్యలు చేపట్టినట్టు యాజమాన్యం పేర్కొన్నది.

ఎంపీ టికెట్ మాదిగలకు ఇవ్వాలి

పెద్దపల్లి టౌన్ మార్చి04 రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో పెద్దపల్లి ఎంపీ స్థానంలో అన్ని రాజకీయ పార్టీలు మాదిగలకు ఎంపీ టికెట్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ పెద్దపల్లి పట్టణంలో సోమవారం మాదిగ ఐక్య వేదిక ఆధ్వర్యంలో డప్పు చాటింపు నిర్వహించారు. బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం నుంచి డప్పు ప్రదర్శన ర్యాలీ చేపట్టారు. జాతీయ, ప్రాంతీయ పార్టీలు పెద్దపల్లి స్థానాన్ని మాదిగలకు కేటాయించాలని నేతలు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు మామిడిపల్లి బాపయ్య, కోటగిరి పాపయ్య, కాంపెల్లి ప్రభాకర్, పల్లె సదానందం తదితరులు పాల్గొన్నారు.

శానిటేషన్‌పై నిర్లక్ష్యం వహిస్తే చర్యలు: డీపీవో



నర్సరీని పరిశీలిస్తున్న డీపీవో

పెద్దపల్లి రూరల్, మార్చి 4: జిల్లాలోని గ్రామ పంచాయతీల్లో శానిటేషన్‌పై నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని జిల్లా పంచాయతీ అధికారి ఆశలత అన్నారు. సోమవారం మండలంలోని అప్పన్నపేట గ్రామంలో డీపీవో ఆకస్మికంగా పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలోని నర్సరీ, సెగ్రిగేషన్ షెడ్డు, శ్మశానవాటికను పరిశీలించారు. అలాగే జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థులతో మాట్లాడి, మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేశారు. మన ఊరు మన బడి పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డీపీవో మాట్లాడుతూ గ్రామంలో పరిశుభ్రత, పారిశుధ్యంపై పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. అలాగే ఇంటి పన్నులు వందశాతం వసూలు చేయాలని ఆదేశించారు. సెగ్రిగేషన్ షెడ్డు, శ్మశానవాటిక సద్వినియోగం చేసుకునేలా చర్యలు చేపట్టాలన్నారు. పాఠశాలలో చదువుతున్న విద్యార్థులతో మాట్లాడుతూ 10 పరీక్ష ఫలితాల్లో వందశాతం ఉత్తీర్ణత సాధించాలని సూచించారు. డీపీవో వెంట ఎంపీవో సుదర్శన్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

పెద్దపల్లి కాంగ్రెస్ ఎంపీ టికెట్ 'ఆసంపల్లి'కి ఇవ్వాలి

మంథని, మార్చి 4: రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పెద్దపెల్లి ఎంపీ టిక్కెట్ మాదిగ సామాజిక వర్గానికి చెందిన ఆసంపెల్లి శ్రీనివాస్ కేటాయించాలని ప్రధాన రాజకీయ పార్టీలను ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు మామిడిపల్లి బాపయ్య, నేతలు కోటరిగి పాపయ్య, కాంపెల్లి ప్రభాకర్ సోమవారం కోరారు. పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలో అత్యధికంగా మాదిగ సామాజిక ఓటర్లు ఉన్నారని, అత్యధికంగా ఉన్న సింగరేణి కార్మికుల ఓట్లు సైతం సింగరేణి బిడ్డగా ఉన్న ఆసెంపల్లి శ్రీనివాస్‌కు ఎన్నికల్లో ఓట్లు రూపంలో కలిసి వచ్చే అవకాశం ఉందన్నారు. పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలో తనకు టిక్కెట్ కేటాయిస్తే కాంగ్రెస్ పార్టీ విజయానికి కలిసి వచ్చే అవకాశాల గురించి ఆసంపెల్లి శ్రీనివాస్ పార్టీ అధిష్ఠానం దృష్టికి తీసుకెళ్లారన్నారు. వీటిపై పార్టీ అధిష్ఠానం దృష్టి సారించి శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ టిక్కెట్ కేటాయించాలని వారు కోరారు.

మంచినీటి నిధులు 'మానేరు' పాలు

పనులు చేయకున్నా బిల్లుల మంజూరు

పనులను నిలిపివేతకు మున్సిపల్ కమిషనర్ ఆదేశం



ధ్వంసం అయిన పైపులైన్లను పరిశీలిస్తున్న కౌన్సిలర్లు(ఫైల్)

సుల్తానాబాద్, మార్చి 4: పట్టణ ప్రజల తాగునీటి కష్టాలను శాశ్వతంగా తొలగించాలని ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తే అగ్రిమెంటు మేరకు పనులు చేయకుండానే సదరు కాంట్రాక్టర్‌కు బిల్లులు మంజూరు చేయడంతో నిధులు మానేరు పాలు అయ్యాయని పలువురు ఆరోపిస్తున్నా రు. సుల్తానాబాద్ మండలంలోని గట్టేపల్లి మానేరు వాగు నుంచి సుల్తానాబాద్ పట్టణ ప్రజలకు పైపులైన్ల ద్వారా తాగునీటి సరఫరా జరుగుతోంది. మధ్యలో మిషన్ భగీరథ పథకం వచ్చినా అవి అన్ని వార్డుల్లో పనిచేయడం లేదు. వాటికి సంబంధించిన నల్లాల ద్వారా మూడు సంవత్సరాలుగా నీరు రావడం లేదు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం పదిహేనవ ఆర్థిక సంఘం నిధుల నుంచి శాశ్వత తాగునీటి సమస్య పరిష్కారం కోసం 64 లక్షల రూపాయలను మంజూరు చేస్తూ 29 ఏప్రిల్ 2022 న ఉత్తర్వులు జారీ చేసింది. వరంగల్ సర్కిల్ పబ్లిక్ హెల్త్ (మున్సిపల్) ఎస్ఈ పనుల వివరాలు తెలుపుతు కూడా ఉత్తర్వులు జారీ చేశారు. 1154 మీటర్ల పైపులైన్లు, మానేరు నుంచి గట్టేపల్లి మానేరు ఒడ్డున ఉన్న బావి వరకు వేయాల్సి ఉంది. గతంలో కాకుండా వరదలు వచ్చినా పైపులైన్లకు నష్టం కాకుండా ఈసారి కొత్త టెక్నాలజీతో సరికొత్త పైపులతో పనులు చేయాల్సి ఉంది. మొదటి నుంచి ఈ పనులకు సంబంధించిన వివరాలను వెల్లడించలేదు. గత వర్షాకాలంలో పనులు ఆగిపోయాయి. పైపులైన్లు నాసిరకం వల్లనో లేక తూతూ మంత్రంగా వేయడం వల్లనో కానీ పగిలిపోయి లీకేజీలు పెద్దగా అయ్యాయి. దాంతో సరఫరాకు ఇబ్బంది అయింది. ఏడాది కాలంగా పనులు నిలిచిపోయాయి. చాలా మంది కౌన్సిలర్లు కూడా ఈ పనుల గురించి అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. బిల్లులు చెల్లించవద్దన్నారు. కానీ రూ 26 లక్షల బిల్లులు సదరు కాంట్రాక్టర్‌కు చెల్లించారు. ప్రతీ కౌన్సిల్ మీటింగ్‌లో ఇదే అంశంపై చర్చ జరిగేది. దాంతో ఈ నిధుల రికవరీ కోసం ప్రయత్నాలు జరిగాయి. ఇటీవల బదిలీపై వెళ్లిన కమిషనర్ మల్లికార్జున్ కూడా కౌన్సిలర్ల డిమాండ్ మేరకు బిల్లుల రికవరీ కోసం కాంట్రాక్టర్‌కు నోటీసులు ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఇంతలో ఆయన బదిలీ కావడం, కొత్త కమిషనర్‌గా కట్ల వేణుమాధవ్ వచ్చారు. ఇటీవల చైర్‌పర్సన్‌గా గాజుల లక్ష్మీరాజమల్లు ఎన్నిక కావడం, మంచినీటి సరఫరా వ్యవస్థను సమీక్షించడంలో మానేరు పనుల గురించి దృష్టి సారించారు. నిధుల రికవరీ కోసం జరుగుతున్న ప్రయత్నాలు తెలుసుకున్న కంట్రాక్టర్ మళ్లీ పనులు చేస్తానని వస్తున్నారు. కానీ కౌన్సిల్ పాలకవర్గం వద్దంటుంది.

సోమవారం ఈ విషయంపై కౌన్సిల్‌లో ఈ అంశంపై కొంత మంది కౌన్సిలర్లతో అధికారులతో చర్చ జరిగింది. మున్సిపల్ ఈఈ, ఇతర ఉన్నతాధికారులు కూడా ఇందులో జోక్యం చేసుకున్నారు. మళ్లీ కాంట్రాక్ట ర్‌ను మంగళవారం కౌన్సిల్‌కు పిలిపించి మాట్లాడతామని అధికారులు తెలిపారు. పనులు సక్రమంగా చేయకున్నా రూ 26 లక్షల బిల్లులు చెల్లించారని బిల్లులను కంట్రాక్టర్ నుంచి రికవరీ చేయిస్తామని మున్సిపల్ చైర్‌పర్సన్ గాజుల లక్ష్మీరాజమల్లు తెలిపారు. మంగళవారం కాంట్రాక్టర్, ఇతర ఇంజనీరింగ్ అధికారులతో సమావేశమవుతామన్నారు. మానేరులో వేసిన పైపులైన్ల దుస్థితిని తాము కౌన్సిలర్లతో కలసి పరిశీ లించామని మున్సిపల్ కమిషనర్ కట్ల వేణుమాధవ్ తెలిపారు. ఏడాదిన్నర నుంచి పనులను పట్టించుకోకుండా మూడురోజుల నుంచి మళ్లీ పనులు చేస్తా అంటూ కాంట్రాక్టర్ వస్తున్నారని, తాము పనులు చేయవద్దని ఆదేశించామన్నారు. కౌన్సిలర్లతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని కమిషనర్ తెలిపారు.

పెద్ద చెరువును పరిశీలించిన కలెక్టర్



అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్

రామగిరి, మార్చి4: రామగిరి మండలం బేగంపేట్ గ్రామంలోని పెద్దచెరువును సోమవారం కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ పరిశీలించారు. బేగంపేట్ చెరువుతో పాటు డి-83 కెనాల్‌ను పరిశీలన చేపట్టారు. బేగంపేట్ చెరువు రైట్ కెనాల్ ద్వారా ముత్తారం, మంథని టేలెండ్ ప్రాంతాలను సాగు నీరు అందించాల్సిందిగా అధికారులను ఆదేశించారు. వారి వెంట వ్యవసాయ అధికారి ఆదిరెడ్డి, ఈఈ బాలరామ్, డీఈఈ రమేశ్, కొవ్వూరి, ఈఈ రాజేందర్, నాయకులు ముస్కుల సురేందర్‌రెడ్డి, ఆరెల్లికొంరయ్య, ముస్త్యాల శ్రీనివాస్, ఆకుల ఒదెలు, పర్శవేన మోహన్, మాదాసి శ్రీనివాస్ పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

పెద్దపల్లిటౌన్, మార్చి 4: విద్యుత్తు లైన్లు, ట్రాన్స్‌ఫార్మర్లు మరమ్మత్తుల నేపథ్యంలో మంగళవారం పట్టణంలోని చీకురాయి రోడ్, సెంట్రైన్ స్కూల్, బండల్ ఏరియా, రామచంద్రమిషన్ ప్రాంతాల్లో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని ఏడీఈ సత్యనారాయణ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకరించగలరని కోరారు.

పోస్టాఫీసులో ఆధార్ సేవా కేంద్రం ప్రారంభం

పెద్దపల్లిటౌన్, మార్చి4: పెద్దపల్లి ప్రజల సౌకర్యార్థం పెద్దపల్లి పోస్టాఫీసులో నూతనంగా ఆధార్ సేవా కేంద్రం ప్రారంభించినట్లు పెద్దపల్లి సూపరింటెండెంట్ ఆఫ్ పోస్టాఆఫీసెస్ పి.ప్రభాకర్ సోమవారం తెలిపారు. ప్రారంభోత్సవం అనంతరం ప్రభాకర్ మాట్లాడుతూ ప్రజలు తమ ఆధార్ కార్డులో మొబైల్ నంబర్, చిరునామా మార్పునకు, నూతనంగా ఆధార్ కార్డ్ తీసుకొనుటకు పెద్దపల్లి పోస్టాఫీస్‌ను సంప్రదించగలరని సూచించారు. ఈ కార్యక్రమంలో అక్కి సునీల్, నరేష్ పోస్ట్ మాస్టర్ కొమరయ్య, వికాస్, స్వామిలతో పాటు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

రేపు జాబ్ మేళా

పెద్దపల్లి కల్చరల్, మార్చి4 : జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులకు ప్రైవేట్ రంగంలో ఉద్యోగాలు కల్పించుటకు బుధవారం ఉదయం 11 గంటలకు పెద్దపల్లి బస్టాండ్ దగ్గర గల ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థ (ఐ.టి.ఐ.)లో జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి అధికారి వై. తిరుపతిరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 18 నుంచి 35 సంవత్సరాల వయస్సు గల నిరుద్యోగ యువతీ, యువకులు హైదరాబాద్‌లోని అపోలో ఫార్మసీలో ఫార్మసిస్ట్, ట్రైనీ ఫార్మసిస్ట్, ఫార్మసీ ట్రైని, ఫార్మసీ అసిస్టెంట్, రిటైల్, ట్రైని అసోసియేట్, ప్రోడక్ట్ అడ్వైజర్ ఉద్యోగాల కొరకు డి ఫార్మసీ, బీఫార్మసీ, ఎం ఫార్మసీ, డిగ్రీ, బీబీఎం, ఇంటర్, పదో తరగతి అర్హతలు గల వారు సర్టిఫికెట్ జిరాక్స్ కాపీలతో జాబ్ మేళాకు హాజరు కావాలన్నారు. ఎంపికైన వారికి నెలకు వేతనము ఉద్యోగ స్థాయిని బట్టి ఉంటుందని తెలిపారు. ఇతర వివరాలకు 8985336947, 9502642441, 9885824326 ఫోన్ నంబర్లలో సంప్రదించాలని జిల్లా ఉపాధి అధికారి ఆ ప్రకటనలో తెలిపారు.

దరఖాస్తుల ఆహ్వానం

పెద్దపల్లి కల్చరల్, మార్చి 4: హైదరాబాద్‌లోని బేగంపేట, రామంతాపూర్ పబ్లిక్ స్కూల్‌లో 2024-25 విద్యా సంవత్సరానికి ఒకటో తరగతిలో ప్రవేశం కోసం జిల్లాలోని గిరిజన విద్యార్థులు మార్చి11లోగా దరఖాస్తులు సమర్పించాలని జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి పి.నథానియల్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాకు చెందిన గిరిజన విద్యార్థిని, విద్యార్థులకు మొత్తము (6) సీట్లు కేటాయించడం జరిగిందని, ఒకటవ తరగతిలో లంబాడిలకు మూడు, గోండు/నాయకపోడు వారికి ఒకటి, ఎరుకల వారికి ఒకటి, ఇతరులకు ఒకటి చొప్పున కేటాయించడం జరిగిందని తెలిపారు. అభ్యర్థి 2017 జూన్ 1 నుండి 2018 మే 31 మధ్యలో జన్మించి ఉండాలని, తల్లిదండ్రుల వార్షిక ఆదాయం అర్బన్ ప్రాంతంలో రెండు లక్షలు, రూరల్ ప్రాంతంలో ఒక లక్ష 50వేలు ఉండాలని, ధృవీకరణ పత్రాలు ఆదాయం, కులం, బర్త్, స్టడీ సర్టిఫికెట్, ఆధార్ కార్డు, పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలను జత చేసి పూర్తి చేసిన దరఖాస్తులను మార్చి 11 లోగా కరీంనగర్ జిల్లా కలెక్టరేట్ లోని జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కార్యాలయంలో సమర్పించాలని, వచ్చిన దరఖాస్తుల నుండి మార్చి 14న లాటరీ పద్ధతిలో ద్వారా ఎంపిక చేయనున్నట్లు, ఇతర వివరాలకు ఫోన్ నెంబరు 0878 2242208 నందు సంప్రదించాలని పి.నథానియల్ ఆ ప్రకటనలో తెలిపారు.

సర్వే చేసి ప్రభుత్వ భూమిని గుర్తించాలి

ముత్తారం, మార్చి 4: ముత్తారం మండలం మచ్చుపేట గ్రామ పంచాయతీ పరిధిలోని గ్రామ పంచాయతీకి సంబంధించిన భూమి మరొక సర్వే నెంబర్లు ఆన్‌లైన్‌లో చూపిస్తుందని తహసీల్దార్ సుమన్‌కు మాజీ సర్పంచ్ మేడకొని సతీష్‌గౌడ్ సోమవారం వినతిపత్రం అందించారు. గ్రామపంచాయతీ పరిధిలోని 105,106 సర్వే నంబర్లలో గ్రామపంచాయతీ భూమి ఉందని దానిని గతంలో గ్రామస్థులంతా కలిసి కొనుగోలు చేశామన్నారు. ఆన్‌లైన్‌లో మరొకరిపై ఆ భూమి చూపిస్తుందని వెంటనే సవరణ చేయాలని ఆయన కోరారు.

కోరం లేక పీఏసీఎస్ సమావేశం వాయిదా

ముత్తారం, మార్చి4: కోరం లేక ముత్తారం పీఏసీఎస్ సమావేశం సోమవారం వాయిదా పడింది. మండల కేంద్రంలోని సహకార పరపతి బ్యాంకు సింగిల్‌విండో కార్యాలయంలో సోమవారం పీఏసీఎస్ డైరెక్టర్లతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. అయితే కోరం లేక సమీక్ష సమావేశం వాయిదా వేసినట్లు సీఈవో ప్రసాద్ తెలిపారు. ఇటీవల మాజీ చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి, వైస్ చైర్మన్ పోతుపెద్ది రమణారెడ్డిలపై అవిశ్వాసం తీర్మానం ఏర్పాటు చేసి గద్దెదింపారు. చైర్మన్‌గా ఓడేడు డైరెక్టర్ అల్లాడి యాదగిరిరావు, వైస్ చైర్మన్‌గా ఆదివారంపేట డైరెక్టర్ షైదం కొమురయ్యలను డైరెక్టర్‌లు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ నూతన ఎన్నిక అనంతరం డైరెక్టర్లతో సమావేశం ఏర్పాటు చేయాలని తీర్మానించగా 13 మంది డైరెక్టర్లకు గాను కేవలం నలుగురు డైరెక్టర్లు మాత్రమే హాజరయ్యారు. దీంతో కోరం లేక సమావేశాన్ని వాయిదా వేసినట్లు సీఈవో తెలిపారు.

సంక్షేమ పథకాల అమలుకే ప్రజా పాలన

సుల్తానాబాద్, మార్చి 4: ప్రభుత్వం అమలు చేస్తున్న అనేక సంక్షేమ పథకాల ప్రయోజనాలను ప్రజలకు అందించేందుకు మున్సిపల్ కార్యాలయంలో దరఖాస్తుల కౌంటర్‌ను ప్రారంభిస్తున్నట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ గాజుల లక్ష్మీ రాజమల్లు తెలిపారు. మున్సిపల్ కార్యాలయంలో సోమవారం ప్రజా పాలన దరఖాస్తుల కౌంటర్‌ను ప్రారంభించిన అనంతరం చైర్ ఫర్సన్ మాట్లాడుతు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ప్రయోజనాల కోసం అర్హులైన వారందరూ ఈ కౌంటర్‌లో తమ దరఖాస్తులను సమర్పించాలని ఇది నిరంతరంగా కొనసాగుతుందన్నారు. గృహజ్యోతి 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్‌కు సంబంధించి దరఖాస్తులను కూడా నిరంతరం తీసుకుంటామన్నారు. గతంలో ఇచ్చిన దరఖాస్తులను సవరించుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ కట్ల వేణుమాధవ్, కౌన్సిలర్లు రాజయ్య, తిరుపతి, చింతల సునిత రాజు, పసెడ్ల మమత సంపత్ తదితరులు పాల్గొన్నారు.

రైతు బంధు డబ్బు విడుదల చేయాలి

సుల్తానాబాద్, మార్చి 4: రైతు బంధుకు సంబంధించిన డబ్బులు ఇప్పటి వరకు రైతుల ఖాతాల్లో జమ చేయలేదని రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ బీజేపీ నేతలు సోమవారం రాస్తారోకో చేశారు. సుల్తానాబాద్ పట్టణంలోని రాజీవ్ రహదారిపై బైఠాయించి ఆందోళన చేశారు. ఈ సందర్భంగా బీజేపీ మండల శాఖ అధ్యక్షుడు వేల్పుల రాజన్న పటేల్ మాట్లాడుతూ రైతు బంధు డబ్బులు వేయలేదని, మరోవైపు రుణమాఫీ అమలు కాలేదన్నారు. దీంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వెంటనే వీటిని పరిష్కరించాలని అన్నారు. రాస్తారోకోతో ఇరువైపులా వాహనాలు నిలిచిపోయాయి. పోలీసులు వచ్చి ఆందోళనకారులను అదుపులోకి తీసుకుని ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు భూసారపు సంపత్, కిరణ్ గౌడ్, శంకర్, కుమార్ రెడ్డి, శ్రీనివాసచారి, సంతోష్, కందుల శ్రీనివాస్, ఆకుల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.